



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 18, సెప్టెంబర్ 2025


# పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన




- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- అర్హులందరికీ అభయహస్తం గ్యారెంటీ పథకాలు అమలు
- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాలయాల నిర్మాణం
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం

2 లో..

ఖమ్మం సూర్య బ్యూరో సెప్టెంబర్ -17: పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో బుధవారం ఉదయం నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రజలను ఉద్దేశించి తన సందేశాన్ని తెలియజేసారు. రైతాంగం, కూలీలు భూమి కొరకు, భుక్తి కొరకు భూ పోరాటాలు చేసి, నిజాంప్రభుత్వ సాయుధ రజాకార్లను ఎదురించారని, నిజాం సంస్థానాన్ని సమాఖ్య భారతదేశం ప్రజా పాలనలో భాగంగా చేయుటకు ఎన్నో పోరాటాలు జరిగాయనీ, ఖమ్మం జిల్లాకు కూడా ఇట్టి పోరాటాలలో ప్రముఖమైన పాత్ర ఉందని తెలిపారు.

## మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమం

2 లో..





# ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షలకు ప్రాధాన్యం..

2 లో..

- రైతు సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్‌గా నిలుస్తోంది
- అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే కుల గణన
- రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్ మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన మంత్రి కి ఇల్లందు క్రాస్ రోడ్ లో గల సింగరేణి గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పూలమొక్క అందించి స్వాగతం పలికారు.

# ఏనాటి బంధం ఏనాటిదో..

మంత్రి తుమ్మల అడుగులోనే మాజీ జెడ్పీటీసీ పైడి అడుగు..



2 లో..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావును రాజకీయ గురువుగా..ఆత్మబంధువుగా పిలుచుకునే మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు మంత్రి తుమ్మల వేసిన ప్రతి అభివృద్ధి అడుగులో ఆయన ముఖ్య అనుచరుడిగా పైడి కూడా ఆయనతో కలిసి నడిచారు.

## తల్లాడ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ దాడులు



2 లో..

సూర్య

గురువారం 18, సెప్టెంబర్ 2025

# పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన...









ఆనాడు స్వామి రామానంద తీర్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సర్దార్ జమలాపురం కేశవ రావు మహనీయులు, కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ లాంటి అనేక మంది పోరాటంలో భాగస్వామ్యం అయ్యారని, రజాకార్లకు వ్యతిరేకంగా వీరొచితంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి ఈ ప్రాంతాన్ని ప్రజాస్వామ్య పాలనలో భాగస్వామ్యం చేశారని, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.

మాహాకవి దాశరథి ఖమ్మం జిల్లా నుంచి ప్రయాణం సాగించారని, ఆనాడు సంఘాల ఏర్పాటులో, గ్రంథాలయ ఉద్యమాలలో, రజాకార్లకు వ్యతిరేకంగా, వీరొచితంగా జరిగిన పోరాటంలో ఖమ్మంకు ప్రముఖ పాత్ర ఉందని, బొమ్మ కంటి సత్యనారాయణ రావు, రామ్ చందర్ రావు, శీలం సిద్ధారెడ్డి, నల్లమల్ల గిరిప్రసాద్, మహ్మద్ రజబ్ అలీ, వెంగళరావు లాంటి అనేక ప్రముఖులు మన జిల్లా నుంచి ప్రముఖ పాత్ర పోషించారని, ఖమ్మం ప్రాంతం నుండి ఇమ్రోజ్ ఉర్దూ పత్రికా ఎడిటర్ అయిన షోయబ్ ఉల్లా ఖాన్ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా కలమెత్తి రజాకార్ల చేతిలో మరణించారని అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించడం జరిగిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయి నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకె గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. 2030 నాటికి లక్షా 98 వేల కోట్ల పెట్టుబడి తో 20 వేల మెగా వాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసి లక్షా 14 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించా లని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఇందిరా మహిళ శక్తి పథకం క్రింద మహిళా సంఘాల ద్వారా రెండు మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద మన జిల్లాలో మొదటి విడత క్రింద 550 లబ్ధిదారులను ఎంపిక చేసి సోలార్ పంపు సెట్ల ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

ఎస్సీ, ఎస్టి, బీసి, మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 128 రెసిడెన్షియల్ పాఠశాలలో 20 వేల 502 మంది విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం వసతి కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో, ఇంగ్లీష్ మీడియం బోధనతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లను జారీ చేశామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, మధిర, సత్తుపల్లి పట్టణాలలో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రి, కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్, పెనుబల్లి నందు 7 కోట్ల 50 లక్షలతో 30 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాల్లో 25 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ చేపట్టిన నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షలు ఖర్చు చేస్తూ చేపట్టిన 100 పడకల ఆసుపత్రి భవనం, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు,130 కోట్లతో వైద్యకళాశాల భవన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయనీ, 139 కోట్లతో 10 రెండు వరుసల రహదారిని 4 వరుసల రహదారులుగా విస్తరించడం జరిగిందనీ, సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో లక్షా 38 వేల 790 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పన చేస్తున్నామని, దీని ద్వారా నాగార్జున సాగర్ ఎడమ కాలువ, వైరా, లంక సాగర్ ప్రాజెక్టులు, చిన్న నీటి వనరుల సాగునీటి సప్లిమెంట్ చేసేందుకు పాలేరు లింక్ కాలువ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.

పర్యావరణ సమతుల్యత పాటించడానికి, భూతాపాన్ని తగ్గించడానికి ప్రభుత్వం వన మహొత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి 2025-26 సంవత్సరంలో జిల్లాలో వన మహొత్సవం కార్యక్రమం క్రింద 35 లక్షల 32 వేల మొక్కలు నాటడం లక్ష్యంగా చర్యలు చేపట్టి, ఇప్పటి వరకు 29 లక్షల 68 వేల ఒక వంద మొక్కలు నాటడం జరిగిందనీ తెలిపారు.అంతకుముందు దేశ భక్తి గేయాలపై న్యూ విజన్ కాన్సెప్ట్ స్కూల్, టేకులపల్లికి చెందిన టీజిఎస్.డబ్ల్యూఆర్ ఎస్ గురుకుల బాలికల విద్యార్థినిలు చేసిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం గిరిజన సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం, గురుకుల శాఖలు, మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, చేనేత జౌళి శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, జిల్లా పౌర సరఫరాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య, వ్యవసాయ, విద్యుత్, తదితర శాఖలు అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్ లను డిప్యూటీ సి.ఎం. సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమం

**ఖమ్మం సూర్య బ్యూరో**

స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణలో భాగంగా జెండాను ఆవిష్కరించిన నగర మేయర్ పునకొల్లు నీరజ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డాక్టర్ తుమ్మల యుగంధర్, మాజీ శాసన సభ సభ్యులు బాలసాని లక్ష్మి నారాయణ ,టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మరియు డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ,నగర్ నాయకులు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తల్లాడ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ దాడులు

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

తల్లాడ సూర్య మెజర్ న్యూస్ :-ఏసీబీ ఏసీపీ వై రమేష్ నేతృత్వంలో తల్లాడ ఎమ్మార్వో కార్యాలయంలో బుధవారం ఏసీబీ దాడులు నిర్వహించారు. భూభారతి రిజిస్ట్రేషన్ కోసం ఓ రైతు వద్ద నుంచి15. కుంటల రిజిస్ట్రేషన్ కొరకు రూ .10,000 లంచం తీసుకుంటుండగా తాసిల్దార్ వంకాయలపాటి సురేష్ కుమార్,ఆర్ ఐ మాలోతు భాస్కర్ నాయక్,ధరణి ఆపరేటర్ బానోతు శివాజీ రాథోడ్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు.

ఈ సందర్భంగా ఏసీబీ ఏసీబీ వై. రమేష్ ప్రభుత్వ పరమైన ఎటువంటి పనైనా ఎవరని ఆశ్రయించకుండా ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వకుండా నిర్భయంగా ఉపయోగించుకోవచ్చని ఈ విషయంలో ఏ ఒక్కరూ భయపడనవసరం లేదని ప్రతి ఒక్కరూ పని మీ హక్కుగా భావించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు

## ఈనాటి బంధం ఏనాటిదో..

ఈ క్రమంలోనే మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడ.. అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం చేయడానికి బుధవారం విచ్చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడుగులో మాజీ జెడ్పిటిసి పైడి అడుగు వేస్తన్న దృశ్యం వారి ఇరువురు అభిమానులకు కనువిందు చేసింది. మంత్రి తుమ్మల ఎక్కడుంటే అక్కడ మాజీ జెడ్పిటిసి పైడి ఉంటారనేది అందరికీ తెలిసిన సత్యం వీరి కలయిక ఇలాగే కలకాలం కొనసాగాలని వారి అభిమానులు కోరుతున్నారు.



## ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షలకు ప్రాధాన్యం..

అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయం లో జాతీయ పతాక ఆవిష్కరణ లో కార్యక్రమానికి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ప్రజలకు తన సందేశాన్ని అందించారు. ప్రజా పాలన దినోత్సవం తెలంగాణ చరిత్రలో గర్వకారణమైన రోజు అని, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాదు సంస్థానం భారతదేశంలో కలిసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేస్తుందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులు, ప్రజా పోరాట యోధుల త్యాగం వల్లే నేడు ప్రజాస్వామ్య విలువలు స్థిరపడ్డాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజలే పాలకులు, ప్రజలే అధిపతులు అనే స్ఫూర్తిని అందరికీ గుర్తు చేస్తుందని అన్నారు.రాష్ట్ర అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు, ఐటీ, ఉపాధి, సంక్షేమ రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో ప్రజల హక్కులు కాపాడబడుతున్నాయని, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాల ద్వారా రైతు సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్‌గా నిలిచిందని పేర్కొన్నారు.జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ.. సీతారామ ప్రాజెక్ట్‌తో నీటి కల నెరవేరిందని, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ స్థాపనతో జిల్లాకు ఖ్యాతి తెచ్చిందని, భద్రాచలానికి రాకపోకల సౌకర్యం కల్పించేలా రైల్వే లైన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని



తెలిపారు. కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, రింగ్ రోడ్, బైపాస్ రోడ్, నేషనల్ హైవే పనులు కూడా ప్రగతిలో ఉన్నాయని వివరించారు. సింగరేణి సంస్థను బలోపేతం చేయడం, భవిష్యత్‌లో థర్మల్ సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.అనంతరం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి , విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవాన్ విరాట్ విశ్వకర్మ గారు విశ్వశిల్పి, దేవశిల్పి, ఆకాశానికి, భూమికి, దేవాలయాలకు, రథాలకు, ఆయుధాలకు రూపకర్తగా నిలిచారని వివరించారు. దేవతలకు కావలసిన నిర్మాణాలు, నగరాలు, ఆభరణాలు, శిల్పకళా నిర్మాణాలు అన్నీ విశ్వకర్మ సృష్టి ఫలితమని ఆయన అన్నారు.విశ్వకర్మ ఆవిష్కరణలు, శిల్పకళ, శ్రమ విలువను గుర్తిస్తూ ఆయనను అద్యబ్రహ్మగా పూజిస్తున్నామని తెలిపారు.బడుగు బలహీన వర్గాలు, కూలీలు, శ్రమజీవులు, చేతివృత్తిదారుల ప్రతిభ, కృషి వల్లే సమాజం ముందుకు సాగుతుందని, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. బీసీల కుల గణన కూడా ఈ వర్గాలకు గౌరవప్రదమైన స్థానం కల్పించడానికి చేపట్టిన ఒక చారిత్రక అడుగు అని తెలిపారు.ఈ కుల గణనను అందరూ సమర్పించి అక్కడకు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు, కేంద్ర ప్రభుత్వం దీనికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.సంక్షేమ పథకాలు ప్రతి వర్గానికి చేరేలా చూడటం మనందరి బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, బీసీ సంఘం నాయకులు వెంకటాచారి , వారాధి సత్యనారాయణ , బసవపాత్రుని తిరుపతి , వారాధి రామాచారి, బి. సాంబయ్య , ఎస్. కృష్ణమాచారి, కూరపాటి లింగాచారి,పొడిచేటి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వద్దన్న దుర్మార్గుల చేతుల్లో విలవిల లాడుతున్న తల్లి తెలంగాణ

**ఇల్లందులో తెలంగాణ విమోచన దినాన్ని జరుపుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు**



**ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)** –తెలంగాణ విమోచన దినాన్ని పురస్కరించుకొని స్థానిక జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర టిఆర్ఎస్ వ్యవస్థాపక నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ ఆదేశానుసారం జాతీయ పతాక ఆవిష్కరణ పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ గావించారు. ఈ సందర్భంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు రంగనాథ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సర కాలం తరువాత హైద్రాబాద్ సంస్థానం నిజాం పాలననుండి తెలంగాణకు స్వాతంత్ర్యం లభించిందని ఈ స్ఫూర్తితోనే తెలంగాణ వాసులు దశాబ్దాల తరబడి చేసిన పోరాటం అమర వీరుల త్యాగాలు, కెసిఆర్ వంటి గొప్ప నాయకుని పోరాట పటిమతో తెలంగాణ రాష్ట్రం సాకారమైందని తెలిపారు. తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకోవటం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని, కానీ తెలంగాణ వద్దన్న నాయకుల చేతిలో ఈ నాడు తెలంగాణ విలవిల కాడుతుందని తెలంగాణ ప్రజలు మళ్ళీ మా కెసిఆర్ కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండారి శ్రీను, జబ్బర్, వసంత్ రావు, రాచపల్లి శ్రీను, లలిత్ పసి, సనా రాజేష్, రామ్లాల్, మహేష్, ఉపేందర్, యాకయ్య, పాలడుగు రాజా శేఖర్, వంగ సునీల్, కడకంచి వీరస్వామి, పరికపెల్లి రవి, ఇమ్రాన్, రఫీ, కాజ, ముజ్జు,సర్దార్, వీరు నాయక్, అజయ్, శ్రీకాంత్, బి. ఎస్.ఆర్. దేరంగుల పోషం,పెరుమాళ్ళ రాములు, బీబీ, నూర్జహాన్, మదార్ బీ, భాగ్య, మౌనిక, ముత్తమ్మ, ఉమ, రమ పాల్గొన్నారు.

# ఆర్ టి ఓ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన వేడుకలు

**జాతీయ జెండా ఎగురవేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య...**



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్ )–** ప్రజా పాలన అనేది ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని ప్రజల అభిప్రాయాలు, ఆకాంక్షలు, సమస్యలను గుర్తించి వాటికి సరైన పరిష్కారం చూపి సమాజాన్ని సమానత్వం, న్యాయం, అభివృద్ధి దిశగా నడిపించడం ప్రజాపాలన ముఖ్య ఉద్దేశమని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు. బుధవారం పట్టణపరిధిలో కూనవరం రోడ్డులోని రవాణా శాఖ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సత్యమైన ప్రజాపాలన రాష్ట్రంగా తీర్చిదిద్దడం మన అందరి బాధ్యత అని, తెలంగాణ సాధన కోసం పోరాటంలో ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు జోహార్లు అర్పించారు. తెలంగాణ సాధనే లక్ష్యంగా పోరాటాలకు ముందు ఉంది పోరాడిన యువతి, యువకులను విద్యార్థులను ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలన ప్రజా పాలన దినోత్సవం తెలంగాణ చరిత్రలో గర్వకారణమైన రోజు అని 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో కలిసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేస్తుందని అయన తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు అమరవీరులు అమరవీరులు ప్రజా పోరాటయోధుల త్యాగం వల్లనే నడు ప్రజాస్వామ్య విలువలు స్థిరపడ్డాయని ఆయన తెలియజేశారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజలే పాలకులు, ప్రజలే అధిపతులు అని స్ఫూర్తిని నేడు అందరికీ గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళా ఉత్సవ్ విజేతలు జాతీయస్థాయిలో రాణించాలి

**–జిల్లా కలెక్టర్ం జితేశ్ వి పాటిల్.**

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–జిల్లాస్థాయిలో విజేతలై రాష్ట్రస్థాయికి ఎన్నిక కాబడిన కళా ఉత్సవ విజేతలు మంచి సామర్థ్యాన్ని ప్రదర్శించి జాతీయస్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాస్థాయి కళా ఉత్సవం ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కళలు పిల్లలలో మానసిక ఆనందాన్ని నింపడమే కాక అనేక రకాలైన నైపుణ్యాలను పెంపొందిస్తాయని, మన సంస్కృతి సాంప్రదాయాలకు వారదులుగా నిలబడతారని తెలిపారు. రెండవ రోజు విజేతలకు బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి బి నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లా స్థాయి కళా ఉత్సవ్ విజేతలకు శుభాభినందనలు తెలియజేస్తూ, విజయవంతం అవ్వడానికి కృషిచేసిన అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు నాగరాజశేఖర్, సతీష్ కుమార్, సైదులు పాల్గొన్నారు.



## ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం వేడుకలు




కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో బుధవారం జాతీయ జెండాను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కార్యాలయ ఏవో మంజ్యా నాయక్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల కళాశాలలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



బూర్గంపాడు, సూర్య(మేజర్ న్యూస్)–మండల పరిధిలోని సారపాక మైనార్టీ గురుకుల కళాశాలలో బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జే జ్యోతి జాతీయ జెండాను ఎగరవేసి అనంతరం మాట్లాడుతూ ఏళ్ల తరబడి నిజాం పాలనలో ఉన్న తెలంగాణకు స్వేచ్ఛను ప్రసాదించడంలో మన స్ఫూర్తి నాటి సాయుధ పోరాటం ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. సెప్టెంబర్ 17 ఈ శుభ దినాన్ని ప్రజా పాలన దినోత్సవాన్ని అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ ప్రజా పాలన ద్వారా మారుమూల గ్రామాలలో ఎంతో మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండి కష్టపడి చదివి తెలంగాణ రాష్ట్రంలో కష్టపడి చదివి ఉన్నతమైన శిఖరాలను ఆరోదించడం ద్వారా తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు వస్తాయని ఆమె తెలిపారు.

## ప్రజా పాలన దినోత్సవం.. ప్రగతికి నాంది

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య**



ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రజా పాలన దినోత్సవంను పురస్కరించుకొని ప్రిన్సిపాల్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.అనంతరం చిన్నపయ్య మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామ్యం నిలదొక్కుకోవడంలో తెలంగాణ ప్రజల పోరాటం అమూల్యమని, 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం ప్రారంభించిన పోలో ఆపరేషన్ ద్వారా నాలుగు రోజుల్లోనే నిజాం పాలన ముగిసి, సెప్టెంబర్ 17న విలీనం పూర్తి అయిందని, విలీనంతో ప్రజాస్వామ్య పాలనకు దారి ఏర్పడి, సామాజిక న్యాయం, విద్య, వైద్య రంగాలలో ప్రగతి సాధ్యమైందని అన్నారు.ప్రజా పాలన దినోత్సవం కేవలం చరిత్రను గుర్తు చేసుకునే రోజు మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడికి ప్రజాస్వామ్య కర్తవ్యాలను గుర్తు చేసే దినమని, విద్యార్థులు ప్రజాస్వామ్య విలువలను కాపాడి, సమాజ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి ఈప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వర్ రావు, పి కృష్ణవేణి ,డాక్టర్ రాకేష్ శ్రీరామ ,డాక్టర్ జి శేఖర్, టి రాజు, బి సరిత, టి సురేందర్ ,ఎస్ ఈశ్వర్, బి కరుణాకర్, డి వెంకటేశ్వర్లు, టి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– పట్టణపరిధిలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ప్రజా పాలనను పురస్కరించుకుని స్వతంత్ర తెలంగాణ ఆత్మార్థాన్ని, ప్రజాస్వామ్య విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలు పిలుపునిచ్చారుఅదే విధంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో, తహసిల్దార్ కార్యాలయంలో, వ్యవసాయ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర జాతీయ సమైక్యత దినోత్సవం

**-జెండాను ఆవిష్కరించిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** సెప్టెంబర్ 17తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలను ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భానోత్ హరిప్రియ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం ఇల్లందు పట్టణ, మండల పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ సెప్టెంబర్17 నిజాం నిరంకుశత్వ, రాచరిక పరిపాలనకు తెరపడిన రోజని హరిప్రియ నాయక్ అన్నారు. రెండు శతాబ్దాలుగా వంశపారపర్యంగా హైదరాబాద్ సంస్థానాన్ని ఏలి తెలంగాణ ప్రజానీకాన్ని కట్టు బానిసలుగా చేసిన నిజాం నిరంకుశత్వానికి ప్రజలు చరమగీతం పాడిన చారిత్రాత్మక రోజు అని గుర్తుచేశారు. ఆకృత్యాలు దౌర్జన్యాలు అడుగడుగున అణచివేతలు ఇది నాటినిజాం పాలకుల నైజం అని దీన్ని ప్రశ్నించి తిరుగుబాట్లు సాయుధ పోరాటాలు అనేక ఉద్యమాల్లో వేలాదిమంది యోధులు ప్రాణాలను పణంగా పెట్టి చివరకు భారతసైన్యం రంగప్రవేశంతో ఆనాటి ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి సహాయ సహకారాలతో ఆఉద్యమం విజయపథం వైపు పయనించి భారతదేశం మొత్తానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధిస్తే తెలంగాణ ప్రజానీకానికి మాత్రం స్వేచ్ఛ వాయువులు ప్రసాదించిన రోజు సెప్టెంబర్ 17, 1948 అని ఆమె గుర్తుచేసుకున్నారు. భూమికోసం భుక్తికోసం తెలంగాణప్రాంత విముక్తికోసం జరిగిన పోరాటంలో ఎన్నో వేలమంది తమప్రాణాలు కోల్పోయారని, తెలంగాణ స్వేచ్ఛ వాయువుల కోసం అమరులైన అమరులను స్మరించుకున్నారు. ఆనాడు నైజాం నవాబు రజాకారుల పాలన రజాకాల ఆకృత్యాలను గురించి పోరాడిన తెలంగాణ సాయుధ పోరాటపటిమ నేటితరానికి స్ఫూర్తిదాయకం అని తెలియజేసారు. భారత సేనల దాటికి తట్టుకోలేక ఆనాటి నైజాం నవాబు ఉస్మాన్ అలీఖాన్ లొంగిపోతున్నట్టు ప్రకటించి తెలంగాణ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారని, అటువంటి తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ హయాంలో ఎంతో అభివృద్ధి సాధించి ప్రజలకు శ్రీరామరక్షలాంటి పాలనను అందిస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు నాటి నిజాం పరిపాలన తపించేలా ప్రశ్నిస్తే దాడులు, అడిగితే అరెస్టులు, నిలదీస్తే నిర్బంధాలు చేస్తూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిజాం పరిపాలనను గుర్తుకుతెస్తుందని ఆనాడు నిజాం పరిపాలనలో రైతులు ఏవిధంగా అయితే ఇబ్బందులు పడ్డారో అదేవిధంగా నేడు రైతన్నలు అరిగోసలు పడుతున్నారని ఆమె ఎద్దేవా చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడచూసినా పోలీసులతో పరిపాలన చేపిస్తూ నిజాం ప్రభుత్వాన్ని కళ్ళకు కట్టినట్టుగా చూపిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో కనీసం ప్రశ్నించేహక్కు కూడా లేదని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, 11వ వార్డు మాజీ కౌన్సిలర్ జెకె శ్రీను, తెలంగాణ ఉద్యమ నాయకులు లకావత్ దేవిలాల్ నాయక్, మాజీ కౌన్సిలర్లు తోట లలితశారద, కడకంచి పద్మ, కౌన్సిలర్ వాంగుడోత్ తార, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బరావత్ లాల్సింగ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, కడగళ్ల నారాయణమ్మ, పిఏసిఎస్ చైర్మన్ బండారి శీను, ఇల్లందు మండల ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, ఎస్కె గాజీ, సోషల్ మీడియా విభాగ, యువజననాయకులు గిన్నారపు రాజేష్, సత్తాలహరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, నీలం రాజశేఖర్, భూక్య సురేష్, రవికాంత్, చాంద్ పాషా, వారరమేష్, పుందూరిలక్ష్మీనారాయణ, టేకులపల్లి మండల నాయకులు కిషన్ నాయక్, ఫోబోలు కిరణ్, కడగంచి వీరస్వామి, బిప్పిన్ నాయక్, వీరభద్రం, కందుల రఘువీర్రెడ్డి, మిర్జాబేగ్, దుంపటి కృష్ణ, కుంటనవాబ్, బజారు సత్యనారాయణ, సువర్ణపాక రామయ్య, మంకిని కృష్ణ, తాటి మౌనిక, ఉపసర్పంచ్ యాకుబ్బి, జోగా రామకృష్ణ, వాంగుడోత్ మల్సూర్, చింతల పద్మ, బండ పోశం, గని శ్రీహరి, ఎర్రం కుమార్, ఎర్రం నవీన్, లోడంగి రాహుల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుచిత్ర పాసి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచనదినం

**-నైజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణా వాసులకు విముక్తి కలిగిన చారిత్రాత్మక దినం**
**-భాజపా పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి**





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర విమోచన దినంతో పాటు దేశప్రధాని మోడీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక ఎంపీపీఎస్ కళాసిబస్తి పాఠశాల నందు భాజపా పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయసాధన గుర్తుగా హైదరాబాద్ సంస్థాన్లోని తెలంగాణ ప్రాంతం స్వతంత్ర భారతదేశంలో విలీనం అయిందని ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులకు బీజేవైఎం, భాజపా కార్యకర్తలు విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్, పెన్సిల్స్ ఇచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. అనంతరం సుచిత్ర పాసి మాట్లాడుతూ..నిజాం అణచివేత నిరంకుశ పాలన నుండి తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి స్వేచ్ఛ లభించిన చారిత్రాత్మక రోజు నేడు అని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి, బీజేవైఎం నాయకుడు నరసింహారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బట్టురమేష్, నాయకులు జనరల్ సెక్రెటరీ రేవల్ల నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిళా మోర్చా పెద్దబోయిన సునీత, సీనియర్ నాయకులు మిరియాల వెంకన్న, జనరల్ సెక్రెటరీ శివకుమార్, కండెల్వాల్, జిల్లాసోషల్ మీడియా కన్వీనర్ రజత్ కోరి, టేకులపల్లి బిజెపి నాయకులు పుణ్యానాయక్, గంగానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నృత్య పోటీల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పాల్వంచలోని శ్రీ సంతోషిని నాట్య నిలయం వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో భద్ర శైల డాన్స్,మ్యూజికల్ కాంపిటీషన్స్ నవంబర్ 8,9 తేదీల్లో పాల్వంచలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో నిర్వ హించనున్నారు. ఈ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు బుధవారం క్యాంపు కార్యాల యంలో ఆవిష్కరించారు.గత మూడేళ్లు గా కేవలం కూచిపూడి, ఫోక్ నృత్య పోటీలు మాత్రమే నిర్వహించగా కూచిపూడి, భరత నాట్యం, ఫోక్ డాన్స్, కర్ణాటక సంగీ తం తదితర కాంపిటీషన్స్ నిర్వహించనున్నట్టు డాన్స్ ఇని స్టిట్యూట్ వ్యవస్థాపకులు రమాదేవి రామ్ తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా తప్పక వస్తా నని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో పోటీల కో ఆర్డినేటర్ దొడ్డ రాంబాబు పలువురు పేరెంట్స్ పాల్గొన్నా రు.

### అరుణ దశదినకర్మలహాజరైన తుళ్లూరి బ్రహ్మయ్య

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వాపురండీసీసీబీ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ పొదిల్ల వెంకటకృష్ణారావు మాతృమూర్తి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు . బుధవారం కూనవరంలో నిర్వహించిన ఆమె దశదినకర్మల కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి తమ కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం, నెల్లిపాక సొసైటీస సీఈవోలు కొమ్మూరి వెంకటేశ్వర్లు, వెంకట్ , బొబ్బల నాగేష్, నెహ్రూ గూడూరు శ్రీనివాస్ రెడ్డిపాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని మైలారం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జోగ రాంబాబు జెండా ఆవిష్కరణ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజాపాలన అనేది ప్రజాస్వామ్యానికి పునాదని ప్రజల అభిప్రాయాలు, ఆకాంక్షలు,సమస్యలను గుర్తించి వాటికి సరైన పరిష్కారం చూపడం, సమాజాన్ని సమానత్వం, న్యాయం, అభివృద్ధి దిశగా నడిపించడం ప్రజాపాలన ముఖ్య లక్ష్యమన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజల కోసం ప్రజల చేత, ప్రజల ద్వారా నడిచే పాలన అని, అందులో ప్రతి పౌరుడి పాత్ర అత్యంత ముఖ్యమైనదన్నారు.ఒక ప్రభుత్వం ఎంత మంచి విధానాలు రూపొందించిన, ప్రజలు సహకరించకపోతే అవి విజవంతంకావని, ప్రజా పాలన దినోత్సవం మన అందరికీ ఒక స్మరణ, మనం బాధ్యత పౌరులుగా ఉండి సమాజ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని గుర్తు చేశారు. పారదర్శకత, సమానత్వం, బాధ్యత, నిబద్ధత ప్రజాపాలన ప్రధాన సూత్రాలని ప్రజాపాలన బలపడితేనే ప్రజాస్వామ్యం బలపడుతుందన్నారు.



## ఈనెల 26 వరకు అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాల గడువు పెంపు

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు నిర్వహి ంచబడుతున్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ నందు 2025-26 విద్యా సంవత్సరానికి గాను బీఏ, బీకాం, బీఎస్సీ ప్రవేశాల నిమిత్తం గడువు తేదీని ఈనెల 26 వరకు పెంచడం జరిగిందని కోఆర్డినేటర్ డా. చీపు పూర్ణచంద్రరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. డిగ్రీలో అడ్మిషన్ పొందుటకు ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ, ఓపెన్ ఇంటర్ పాసైన విద్యార్థులు అర్హులని తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఎస్.టి కోయ, చెంచు, గోండు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్ విద్యార్థులకు ఉచిత డిగ్రీ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. రెగ్యులర్ డిగ్రీ చేయలేనివారు ముఖ్యంగా ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు చేసేవారు, గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దూరవిద్యలో పొందిన డిగ్రీకి రెగ్యులర్ విద్యలో పొందిన డిగ్రీతో సమానమైన అవకాశాలు ఉంటాయని వివరించారు. మరిన్ని వివరాలకు 9491881910, 8187837058 నంబర్లను సంప్రదించగలరు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం...

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గత ప్రభుత్వంలో ఉన్న తెలంగాణ విలీన దినోత్సవాన్ని రద్దు చేసి ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశంతో మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ నారపోగు అరుణ జెండాను ఎగరవేయగా మండల పరిషత్ కార్యాలయం ముందు మండల అభివృద్ధి అధికారి రాంరెడ్డి ఉపేంద్రయ్య జాతీయ నేతలకు పూలమాలలేసి నివాళులర్పించారు. దానికి పోలీస్ స్టేషన్ నందు ఎస్సై సూరజ్ జెండా ఎగరవేసి పలువురు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాము ఆర్ఐలు రమేష్ రవికుమార్, సుజాత, మల్లేశ్వరరావు, సర్వేర్ తిరుమలరావు,జిపిఓ సిబ్బంది మన్నే గురుమూర్తి, కేశవరావు, హైమావతి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయుధ పూజా కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో లో నిర్మాణం జరుగుతున్న నూతన ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ లో బుధవారం నాడు ఆయుధ పూజా కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ డాక్టర్ దయానంద విజయ్ కుమార్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎమ్ సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెంట్ ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు, కమల్ పాషా కొత్తపల్లి శివ, అధ్యక్షులు, అలవాలా కరుణాకర్, ఎన్టీఆర్ కాలనీ కాంగ్రెస్ నాయకులు , సత్తుపల్లి పట్టణ,మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్ టీకా కి శ్రీకారం చుట్టిన జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సిహెచ్ వి రమణ

కల్లూరు సెప్టెంబర్17(సూర్య న్యూస్):



కల్లూరు మండలం వ్యాప్తంగా రోజువారి కార్యక్రమాల్లో భాగంగా వ్యాక్సిన్ టీకా కార్యక్రమానికి జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ రమణ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. బుధవారం కల్లూరు మండల పరిధిలోని కప్పల బంధం, చెన్నూరు ,బత్తులపల్లి,లో జిల్లా వాక్సిన్ మేనేజర్ సి. హెచ్. వి. రమణ, కల్లూరు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్య కాంత్ ఆధ్వర్యంలో టీకాల నిల్వ కేంద్రాన్ని, రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగుసూచనలు చేయటం జరిగింది.అర్హులైన గర్భిణీలను, చిన్నారులను గుర్తించి సరైన సమయంలో సక్రమంగా టీకాలు వేస్తూ నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని, అదేవిధంగా సెప్టెంబర్17 నుండి అక్టోబర్ 02 వరకు నిర్వహించే "స్వస్థ నారి స్వసక్త్ పరివార్ అభియాన్ " కార్యక్రమంలో కూడ డ్రాపౌట్స్, లెఫటౌట్స్ గుర్తించి టీకాలు వేసి యూవిన్ పోర్టల్లో నమోదు చేయాలనీ అదేవిధంగా మహిళా ఆరోగ్యానకి ప్రాధాన్యత ఇవ్వాలని దీనిపై వైద్యాధికారులు డాక్టర్ నవ్యకాంత్, డాక్టర్ తబుసుమ్ గతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయ హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్,హెచ్. ఈ.ఓ. టీ.వీ. సత్యనారాయణ, ఫార్మసిస్ట్ నవీన్ కిరణ్,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన:- చావా శ్రీనివాస్

వైరా సూర్య ఆర్సీః-



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గన్నవరం నందు బుధవారం ప్రజా పాలన దినోత్సవం లో భాగంగా ఉదయం గం: 9:30 నిమిషాలకు పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాస రావు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సెప్టెంబర్- 17, 1948 నాడు నైజాం గవర్నమెంట్ భారత ప్రభుత్వంలో విలీనమయిన సందర్భాన్ని గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించడం జరిగింది. తదనంతరం విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఆసిఫ్ స్టాఫ్.అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం



ఖమ్మం (సూర్య బ్యూరో):



జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ఖమ్మం తెలంగాణా భవన్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండా ను పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎం.ఎల్. సి. తాతా మధు ఆవిష్కరించారు.పార్టీ జెండా ను పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఎగుర వేశారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మాజీ ఎం.ఎల్. ఏ. సండ్ర వెంకటవీరయ్య తో పాటు పలువురు ప్రజా ప్రతినిదులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు

# సుదీర్ఘ పోరాటాల నేల తెలంగాణ....

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

-కలెక్టరేట్ లో జాతీయ పతాకావిష్కరణ చేసిన అదనపు కలెక్టర్



ఖమ్మం (సూర్య బ్యూరో):



సుదీర్ఘ పోరాటాల నేల తెలం గాణ అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కలెక్టోరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం తన అస్తిత్వం, గుర్తింపు కోసం సుదీర్ఘంగా పోరాటం చేసిందని, ఆనాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, దశాబ్దాల పాటు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి సాధించుకున్నామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత మన బతుకమ్మ, బోనాలు, సంస్కృతికి , మన కళలకు, సంప్రదాయాలకు మంచి గుర్తింపు, ప్రాముఖ్యత లభించిందని అన్నారు. అభివృద్ధి ప్రమాణాలలో దేశంలోని అనేక రాష్ట్రాల కంటే తెలంగాణ ముందు ఉందని, ప్రజల జీవన ప్రమాణాలు క్రమంగా మెరుగు



పడ్డాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావిధిగా అధికారులందరూ కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమ లులో ఖమ్మం జిల్లా మంచి పని తీరుతో ముందంజలో ఉందని, ఇదే స్ఫూర్తి కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో శ్రీనివా సరావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మానికి తరలెల్లిన ఎర్రదండు...



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**
ఖమ్మం నగరంలోని సిపిఐ జిల్లా కార్యాల యానికి ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ నుంచి సిపిఐ శ్రేణులు బుధవారం కదిలెలారు. తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపులో భాగంగా ఎర్ర చొక్కాలను ధరించి, ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండల సమితి సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా భాజపా ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

**- మెగా రక్తదాన శిబిరం నిర్వహించిన బి జే పి శ్రేణులు.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
భారతీయ జనతాపార్టీ సత్తుపల్లి నియోజకవర్గ కార్యాలయం నందు ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు జాతీయ జెండా ఎగరవేశారు .అనంతరంప్రధాని నరేంద్ర మోడీ 75 వ పుట్టిన రోజు సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బీజేపీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని, దానిలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు, ఈ రక్తదాన శిబిరంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు కళాశాలల యువకులు విరివిగా పాల్గొన్నారన్నారు. మోడీ 75 వ పుట్టిన రోజు కాబట్టి 75 యూనిట్ల రక్తాన్ని దాతల నుంచి స్వీకరించినట్లు తెలిపారు. స్వీకరించిన రక్తాన్ని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అందించటం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తం దానం చేసిన భారతీయ జనతాపార్టీ నాయకులకు, కార్యకర్తలకు, యువకులకు, కళాశాల విద్యార్థులకు, సహకరించిన కళాశాల యాజమాన్యాలకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ణి వీరంరాజు, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదనరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నగడ్డల నరేష్, మాజీ కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, మండల అధ్యక్షులు బాణోత్ విజయ్, శాలి శివ కృష్ణ, బొర్రా నరసింహారావు, గొర్ల ప్రభాకర్ రెడ్డి, పర్సా రాంబాబు, , పాలకొల్లు శ్రీనివాస్, ఆపతి రామారావు, దొడ్డపనేని కృష్ణయ్య, భీమిరెడ్డి బాలకృష్ణా రెడ్డి, రెహ్మాతుల్లా, మందా శివ, సాయి, చీకట వసంతరావు, చంద్రమోహన్ రెడ్డి, అప్పారావు, మాదిరాజు శ్రీనివాస్, కిరణ్, కృష్ణారావు, సుధాకర్, మంగేశ్వరరావు, మహేష్, మేరుగు శేషగిరి, ఈడా గణేష్, శివ, శేఖర్, అశోక్, కార్తిక్ యాదవ్, దుర్గా, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్‌లో పుట్టినరోజున అన్నదానం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
గోనెల శ్రీనివాసరావు-రాధ ల కుమారుడు, వసంత తమ్ముడు అయినా వెంకట సాయి పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ లు పండ్లు స్వీట్లు పంచి అన్నదాన నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన శ్రీనివాస్ రావు, రాధా లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వెంకట సాయి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.





## విద్యుత్ షాక్‌తో ప్రైవేట్ ఎలక్ట్రిషన్‌కు తీవ్ర గాయాలు

**- మెరుగైన వైద్యం నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తరలింపు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
విద్యుత్ షాక్ గురి అయ్యి ప్రైవేటు ఎలక్ట్రిషన్ తీవ్రంగా గాయపడిన సంఘటన సత్తుపల్లి మండలం పాకల గూడెం సబ్ స్టేషన్ పరిధి లో బుధవారం చోటుచేసుకుంది. సత్తుపల్లి మండలం గంగారం, పాకల గూడెం సబ్ స్టేషన్ పరిధిలోని సత్యనారాయణపురం, కోనరావు పాలెం ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో అర్ధరాత్రి 2.గంటల సమయంలో త్రీఫేస్ పొలాలకు వెళ్లి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాకలగూడెం సబ్ స్టేషన్ పరిధిలోని లైన్మెన్ గా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ వద్ద పనిచేస్తున్న, గంగారం గ్రామానికి చెందిన కార్తీక్ అనే ప్రైవేట్ ఎలక్ట్రిషన్ ను విద్యుత్ స్తంభం పైకి ఎక్కించి మరమ్మత్తులు చేస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా అవటంతో కార్తీక్ విద్యుత్ షాకు కు గురికావడంతో తీవ్రంగా గాయపడగా సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు,.ఈ సంఘటన పై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## పెనుబల్లి మండలంలో ప్రజపాలన వేడుకలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలలో తహసీల్దార్ నారాయణ మూర్తి, ఎపిడిఓ అన్నపూర్ణ, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ సత్యనారా యణలు జాతీయ జండాను ఆవిష్కరించారు. వివం బంజర్ గ్రామంలోని రింగు సెంటర్ గాంధి విగ్రహం వద్ద, లంకసాగర్ పిహెచ్సి, టేకులపల్లి మోడల్ స్కూల్, ప్రభుత్వ కార్యలయాలలో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయజ ండాను ఆవిష్క చేసి అమర వీరులను స్మరించుకు న్నారు. శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలతో పెనుబల్లి మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు జాతీయ జండాను ఆవిష్కరించి ప్రజా పాలన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## కల్లూరులో ఏఎంసీ చైర్మన్ దంపతులను శాలువాలతో సత్కరిస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 17 :**
వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలుగా కల్లూరు ఏఎంసి చైర్మన్ ఎంపిక కావడం పట్ల కల్లూరు లోని బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి దంపతులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు వ్యవసాయ రంగంతో పాటుగా మార్కెట్ కమిటీని అన్ని విధాలుగా అభివృద్ధి లో ముందుకు తీసుకు వెళ్లడమే కాక రైతులకు అనేక రకాలుగా సేవలు అందించి మంచి గుర్తింపు పొందారు దీంతో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహాయ సహకారంతో నీరజాదేవి ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్కెట్ కమిటీలు ఫోరం ఉపాధ్యక్షురాలుగా ఎంపికయ్యారు ఈ సందర్భంగా కల్లూరు ఏఎంసీ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటుగా పాలకవర్గం సభ్యులు ఏఎంసీ కార్యదర్శి జి సత్యనారాయణ సిబ్బంది కూడా వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులుగా జాలేశ్రీను యాదవ్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



నేషనల్ హ్యూమన్ రైట్ ప్రొటెక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (PRO) గా జాలే శ్రీను యాదవ్ నియామకం ఎన్ హెచ్ ఆర్ పి సి అధ్యక్షురాలు లక్ష్మీ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న జాలే శ్రీను యాదవ్ ఈ సందర్భంగా జాలే శ్రీను యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా సలహాలు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా అందిస్తానని ఆయన పేర్కొన్నారు సమాజంలో జరిగే ఏ విధమైన అసమానతలు అవకతవకలు అసాంఘిక కార్యకలాపాలపై ప్రశ్నిస్తూ మీ హక్కుల కోసం అలాగే ప్రజల హక్కుల కోసం సమాజంలో సేవ చేస్తూ ప్రజల సంక్షేమం రక్షణ కోసం కృషి చేసే బాధ్యత తనపై ఉందని ఆయన పేర్కొన్నారు తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్రం పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా నియమించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు విద్యుత్ అంతరాయం



**కల్లూరు సెప్టెంబర్17(సూర్య న్యూస్):**
విద్యుత్ మరమ్మత్తుల కారణంగా టౌన్-1 పరిధి ఖమ్మం వెళ్లేటప్పుడు రోడ్డుకి కుడి వైపు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సంబంధిత వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారి ఆర్ వెంకట్ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

– జాతీయ జెండా ఆవిష్కరించి సాయిధ పోరాటంలో అమరులైన వారికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

బుధవారం నాడు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ మట్ట దయానంద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే దంపతులు జాతీయ జెండాను ఆవిష్కరించి సాయుధ పోరాటంలో అమరవీరులైన వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టా దంపతులు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ రాష్ట్రానికి స్వతంత్రం వచ్చింది ఆనాటి నిజాం పరిపాలకుల గడిల్లో జీవించిన మనం ప్రజలు అందరు కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో మన తెలంగాణనీ భారతదేశంలో కలుపుకోవడం జరిగింది అని అప్పటినుంచి ప్రజల ందరూ కూడా స్వేచ్ఛ వాయువుగా జీవిస్తూ వారి వారి హక్కుల గురించి తెలుసుకొని గౌరవంగా బతకడం జరుగుతుంది. నిజాం పరిపాలికల మధ్యలో జీవించిన మనం వారి కట్టడిలో జీవించిన మనం 1948 సెప్టెంబర్ 17 నుంచి స్వతంత్రంగా ఎంతో సంతోషంగా జీవిస్తున్నాం. దానికి కారణమే నేడు ఈ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అని అన్నారు. దురదృష్టకరమేంటంటే ఇప్పటికీ కూడా బిజెపి పార్టీ దీన్ని కూడా రాజకీయం చేస్తూ మతపరమైన విధానాలనీ ప్రజల్లోకి తీసుకెళు తుంది, ప్రజలందరూ అలాంటి తీరును గమనించి వారి చేస్తున్న విధానాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉంది అని మనందరం భారత దేశంలో జీవిస్తున్నాం కలిసిమెలిసి అన్నదమ్ములు అక్క చెల్లెల జీవిస్తున్నాం, ఎలాంటి మతతత్వ ఆలోచనలో మనలో లేవు ప్రతి ఒక్కరూ గౌరవంగా బతికే గడ్డ మన భారతదేశ గడ్డ, అలాంటి మన గడ్డమీద మన ప్రజల్లోనే మనకు మతతత్వం అనే అండగట్టి మనలో మనకే



ఇబ్బంది పెట్టే ప్రయత్నం బిజెపి పార్టీ చేస్తుంది దాన్ని గమనించి ప్రజలందరూ కూడా అలాంటి వారి ట్రాప్ లో పడకుండా సోదరి భావంతో కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షిస్తున్న అని అన్నారు. అదేవిధంగా గత రెండు సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న తీరు మనమందరం చూస్తూ వున్నాము, అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలో కూడా ఈ రెండు సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి చేయడం జరుగుతుంది కావున నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క కి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి మరియు తెలంగాణ తెలంగాణ రాష్ట్ర మంత్రులు అందరికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, దొడ్డా శ్రీను, చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, వెల్లి జగన్మోహన్ రావు, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, సందీప్ గౌడ్, సామెలు, ఐ శ్రీను, వినివాడ భూషణం, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు..

# ఎస్బీఐ జన సరక్ష భారీ స్పందన

-జన సురక్ష కార్యక్రమం విజయవంతం

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

జన సురక్ష కు ప్రజల్లో భారీ స్పందన లభించింది. పెనుబల్లి మండలం ముత్తగూడెంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాంగణంలో జనసురక్షా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. రైతులు స్వయం సహాయక సంఘం సభ్యులు, వృద్ధులు, గ్రామ ప్రజలు జన సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీర రాజశేఖర్, ఎస్‌బీఐ ఖమ్మం రీజనల్ మేనేజర్ హాజరయ్యారు. సత్తుపల్లి రూరల్ సీఐ ఎం.ఎల్.ఎం లింగయ్య, ఎల్‌డీఎం రవి ప్రసాద్, వివిఎం బంజర్ ఎస్ఐ వెంకటేష్, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం. శ్రీ మోహన్‌రావు, ఎస్‌బీఐ వివిఎం బంజర్ బ్రాంచ్ మేనేజర్ ఆర్. వెంకటేష్, మేనేజర్ (ఎఫ్.ఐ) వసంత్, డిప్యూటీ మేనేజర్ డి. సురేష్ , గ్రామ పెద్ద శ్రీ జి. మాధవ రెడ్డి



హాజరైయ్యారు. కస్టమర్ సర్వీస్ పాయింట్లు (సి ఎస్ పి ) సహకారంతో గ్రామ ప్రజలు వచ్చి రీ – కెవైసి ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకున్నారు. బ్యాంకుకు వెళ్లకుండా, స్థానికంగా సేవలను అందించారు. రీ – కెవైసి ప్రాముఖ్యత, సామాజిక భద్రత పథకాలు, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్, బ్యాంకు ఖాతాలు, బీమా పాలసీల కోసం నామినేషన్ సౌకర్యం గురించి అధికారులు వివరించారు.

అలాగే సైబర్ మోసాలు ఎలా జరుగుతాయో వాటిని ఎలా నివారించాలో పోలీస్ శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. బీమా క్లెయిమ్‌లను లబ్ధిదారులకు రూ.20 లక్షల పిఎఐ క్లెయిమ్‌ను రూ.2 లక్షల పీఎంజేజేబిఐ బీమా క్లెయిమ్ చెక్కును అందజేశారు.

# ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినం వేడుకలను పెనుబల్లి మండల భాజపా పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి నియోజక వర్గ బిజెపి పార్టీ కార్యాలయంలో పెనుబల్లి మండల అధ్యక్షులు బొర్ర నరసింహారావు ఆధ్వర్యంలో మండల సభ్యులు బిసి మోర్చా మండల అధ్యక్షులు చెక్కిలాల మంగేశ్వరరావు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్, కార్యదర్శి కోట సుధాకర్, భూక్యా జగదీష్, రక్త దానం చేశారు. ఈ రక్త దానం ప్రత్యేకంగా తలసేమియా వ్యాధి గ్రస్త చిన్నారుల కోసం సేకరించబడిందని తెలిపారు. వివిఎం బంజర సొమ్ల నాయక్ తండాకు చెందిన భూక్యా జగదీష్ బీజేపీ పార్టీ యొక్క భావాలు నచ్చి పార్టీ లో చేరడం జరిగింది. ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు పార్టీ కండువా కప్పి పార్టీ సభ్యత్వం ఇచ్చి ఆహ్వానించారు. ఈ కారుక్రమంలో ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్



నంబూరి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ మోడీ సారధ్యంలో భారత దేశం విశ్వ గురువుగా వెలుగొందాలని ఆశిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధు సూదన్, మండల ప్రధాన కార్యదర్శి గాయం నాగరాజు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# చిన్నారుల సమగ్ర వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు దోహదం

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ఖమ్మం రూరల్ మండలం లోసీడీపీవో కమలప్రియ చిన్నారుల మానసిక, శారీరక వికాసానికి, సంపూర్ణ ఆరోగ్యానికి అంగన్‌వాడీ కేంద్రాలు బలమైన పునాదులుగా నిలుస్తున్నాయని ఖమ్మం రూరల్ సీడీపీఓ సీహెచ్ కమల ప్రియ అన్నారు. ఆరేళ్ల లోపు చిన్నారుల సరైన ఎదుగుదలతో పాటు సృజనాత్మకత, సామాజిక వికాసాలను పెంపొందించే దిశగా ప్రారంభించిన 'పోషణ్ బీ%ా%పదాయి బీ' కార్యక్రమంపై స్థానిక ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో బుధవారం ఆమె పాల్గొని మాట్లాడారు. స్త్రీ శిశు సంరక్షణ, మాతా శిశు మరణాల నివారణలో అంగన్‌వాడీ కేంద్రాల ఆవశ్యకతను వివరించారు. పోషకాహార లోపాన్ని నివారించడంలో, ఆరోగ్యకరమైన భవిష్యత్ తరాలకు బాటలు వేయడంలో అంగన్‌వాడీ కేంద్రాలే కీలకమని తెలిపారు.

## కల్లూరు తెలంగాణ గ్రామర్ స్కూల్ లో ఘనంగా నూతన సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 17 :



తెలంగాణ గ్రామర్ స్కూల్ లో నూతన సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్లూరు ప్రముఖ వైద్యులు డా. రాధా కృష్ణమూర్తి వైస్ చైర్మన్, ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు విచ్చేసి ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. రాధా కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రవేత్తలా ఆలోచించి, నూతన ఆవిష్కరణలకు దారితీయాలని వారు సూచించారు. పసుమర్తి చందర్ రావు మాట్లాడుతూ ఆధునిక సౌకర్యాలతో రూపొందిన ఈ ల్యాబ్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తుందని అభిప్రాయ పడ్డారు. ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పాఠశాలలో మరిన్ని సదుపాయాలను అందించే కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ జానిమియా కరెస్పాండెంట్ రంజిత్ రెడ్డి అకడమిక్ డైరెక్టర్ కేశవ రావు తమ సందేశంలో విద్యార్థుల శాస్త్రీయ అభివృద్ధి కోసం ఈ ల్యాబ్ ఎంతో ఉపయోగకరమని, పాఠశాల మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## టేకులపల్లి మోడల్ స్కూల్ లో ప్రజపాలన వేడుకలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....



పెనుబల్లి మండలం టేకులపల్లి మోడల్ ఆదర్శ పాఠశాలలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఏ విధంగా విలీనమైందో తెలంగాణ సాయుధ పోరాటం గురించి పోలీసు చర్య గురించి ప్రిన్సిపల్ బి. రుపాస్ విద్యార్థులు వివరించారు. విద్యార్థులకు తెలంగాణ అమర వీరుల యొక్క త్యాగాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలను వచ్చినా ఈపీడీవోలు అంగన్వాడీ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# రోకటి సురేష్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ నేతలు

**-నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్**

**- హాజరైన వెంకటరెడ్డి,సత్యనారాయణ, గిరిబాబు, విజయబాయి**





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**
పాపకొల్లు మాజీ ఎంపీటీసీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దివంగత రోకటి సురేష్ దశ దిన కర్మ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.ఇటీవల గుండెపోటుతో మరణించిన సురేష్ దశదిన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు బుధవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ,వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయబాయి పాల్గొని సురేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో నాయకులు మాట్లాడుతూ రోకటి వీరయ్య రాజకీయ వారసుడిగా సురేష్ నిత్యం ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో ముందుండేవారిని, తనను నమ్మివచ్చిన వారికి లేదనకుండా తోడ్పాటునందించే వారిని పేర్కొన్నారు. అంకిత భావంతో ప్రజలకు సేవ చేస్తూ తుది వరకు ప్రజాక్షేత్రంలో ఉన్న రోకటి సురేష్ మరణం ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని వారన్నారు.ఆయన నిస్వార్థ సేవలు మరువ లేనివని కొనియాడారు. సురేష్ మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబం మనోధైర్యంతో ఉండాలని కోరారు.సురేష్ దశదిన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు దుద్దుకూరి మధుసూదన్ రావు, పొన్నెకంటి సతీష్ కుమార్,సొసైటీ మాజీ చైర్మన్ లు పోలుదాస్ కృష్ణమూర్తి, చీమలపాటి బిక్షం,సొసైటీ డైరెక్టర్లు చాపలమడుగు రామ్మూర్తి,భూక్యా జోహార్లాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి షేక్ నాగులుమీరా, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రోకటి రంగారావు, మండల యువజన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జిడుగు రాఘవ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాపిన్ని జనార్ధన్, రామిశెట్టి రాంబాబు,చౌడం నరసింహారావు, నున్న రంగారావు, వేల్పుల నరసింహారావు, ధారావత్ రాంబాబు, దుద్దుకూరి నరసింహారావు, నర్వినేని పుల్లారావు, అమృ, భూపతి రావు, అచ్చయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తాలూరి రామారావు, భూక్యా దేవిలాల్, ఇల్లంగి తిరపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం...

**-జాతీయ జెండాను ఎగరవేసిన జుబ్బూరు రమేష్**





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -**
మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం మండల బిజెపి అధ్యక్షులు జుబ్బురు రమేష్ ఆధ్వర్యంలో తెలం గాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు , బిజెపి నాయకు లతో కలిసి పలు గ్రామాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురసరించుకొని జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగళ్ళ నరసింహారావు, పొదిలి రామకృష్ణ, బత్తుల వెంకట్రావు, పులిచెర్ల వెంకటేశ్వరరావు, బొల్లోజ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామంలో పాఠశాల ఏర్పాటు..

**- ప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ కుమార్**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీలోని మారుమూల గిరిజన గ్రామం రజబలి నగర్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలను మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఆయన ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గిరిజన ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో గిరిజన పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ప్రతిరోజు మహబూబ్నగర్ ఉపాధ్యాయులు ఈ గ్రామానికి వచ్చి పది మందిని పిల్లలను పాఠశాలకు తీసుకువస్తున్నారని వచ్చే క్రమంలో వాగులు వంకలు దాటవలసి వస్తుంది. పిల్లల సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా విద్యాశాఖ అధికారుల ఆదేశానుసారం ఈ గ్రామంలో పాఠశాలలను ఏర్పాటు చేశామన్నారు. గతంలో స్వచ్ఛంద సంస్థల వారు ఒక షెడ్ ను నిర్మించారని, ఆ షెడ్ లో తాత్కాలికంగా ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి విద్యా రాజ్యాంగం ద్వారా లభించిన ప్రాథమిక హక్కు అని, విద్య ప్రతి ఒక్కరికి అందుబాటులో తీసుకురావడమే ముఖ్యమని అన్నారు. గిరిజన గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేయడంతో పిల్లల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ పిల్లలను ప్రతి రోజు పాఠశాలకు తీసుకు వస్తున్న ఉపాధ్యాయులు తేజవతి కృష్ణ, కోర్స బుచ్చయ్య ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అంధుల పాఠశాల నిర్మాణానికి పక్కా ప్రణాళిక తయారు చేయాలి....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- అంధులకు స్కూల్ ఏర్పాటుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
అంధుల పాఠశాల నిర్మాణానికి పక్కా ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అంధులకు స్కూల్ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జెడ్పీ సిఈఓ., విద్యా శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాటాడుతూ ఖమ్మం జిల్లాలో అంధులకు పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. అంధుల పాఠశాలలో అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అన్నారు. టాయిలెట్స్ సమీపంలో ఉండేలా చూడాలని, అంధుల భద్రత దృష్టిలో ఉంచుకొని పాఠశాల నిర్మాణం జరగాలని, పాఠశాలల్లో అంధులకు విద్యతో పాటు కంప్యూటర్ స్కిల్స్ అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పాఠశాలల్లో అంధ విద్యార్థులకు అవసరమైన లిపి పాఠ్యాంశ పుస్తకాలు అందుబాటులో పెట్టాలని, పాఠశాలల్లో సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ నుంచి అంధుల పాఠశాలకు త్రాగునీటికనెక్షన్ అందించాలని, పాఠశాలలో సంప్ నిర్మాణం చేపట్టాలని, మోటార్ ఏర్పాటు చేయాలని అన్నారు. అంధుల పాఠశాలకు విద్యుత్ సరఫరా పనులు పకడ్బందిగా ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఉండాలని అన్నారు. పాఠశాలల్లో వినియోగించే ఫర్నీచర్ అంధులకు ఉపయోగపడేలా ఏర్పాటు చేయాలని, పాఠశాలలో పూర్తి నాణ్యమైన వస్తువులు మాత్రమే వినియోగించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో అంధులు నడిచేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మలక్ పేట లోని అంధుల పాఠశాలను, దేవనార్ పాఠశాలను అధికారులు సందర్శించి ఖమ్మం జిల్లాలో చిన్న స్థాయిలో అంధుల పాఠశాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, సి.ఎం.ఓ. ప్రవీణ్ , స్పెషల్ ఎడ్యుకేటర్ రాకేష్, పంచాయతీరాజ్ ఏఈ చిరంజీవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ విరాట్ విశ్వకర్మ సన్మార్గంలో నడవాలి



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
ప్రతి ఒక్కరు విరాట్ విశ్వకర్మ సన్మార్గంలో నడవాలని విశ్వ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు వజ్రాల సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆచార్య జయశంకర్ విగ్రహం వద్ద విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ సృష్టికి మూలమని, విశ్వ బ్రాహ్మణులంతా ఒక్కటై సమైక్యత భావం చాటాలని అన్నారు. సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు చిట్టోజి శ్రీనివాసరావు, రావు ట్ల రామాచారి, అప్పాచారి తదితర విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గేటురేలకాయలపల్లి పోడు భూమిలో పత్తి ధ్వంసం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 17)మండలంలో గేటురేల కాయల పల్లి సమీపంలో ధర్మసోత్ సూర్యంకు చెందిన పోడు భూమిలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పత్తి పంటను ధ్వంసం చేశారు. ధర్మసోత్ సూర్యం పోడు భూమి రెండు ఎకరాలలో పత్తిపంటను సాగు చేశాడు. పత్తి పంట పూతకాతకు వచ్చింది. ఈక్రమంలో సూర్యం బుధవారం పోడు భూమి వెళ్ళి చూడగా పత్తి చేను పీకివేసి ఉండటంతో రైతు అందోళన చెందాడు. పంటకు రూ. వేలాది పెట్టుబడి పెట్టి కాతకు వస్తున్న దశలో పత్తిని పీకివేయటంతో రైతుకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ధ్వంసం అయిన పంట చేనును గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌బాబు, దారావత్ రవిలు సందర్శించారు. పోడు భూమికి హక్కుపత్రం లేక పోవటం, పంట చేలో బూట్లు అచ్చులు ఉండటం తో ఫారెస్టు అధికారులు ధ్వంసం చేసి ఉంటారనే అనుమానంతో కారేపల్లి, ఇల్లందు ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వగా తాము ఆప్రాంతానికి రాలేదని వారు తెల్పారు. పత్తిపంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినమును బిజెపి మండల అధ్యక్షుడు తేజావత్ శంభు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోడు క్రాస్ రోడ్ సెంటర్లో విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి వక్తలు మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వస్తే తెలంగాణ ప్రాంతానికి నైజాం నవాబు ల నుండి విముక్తి పొందిన రోజు ఆనాటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఫలితంగానే 500 సంస్థానాలు ఉన్న రాజ్యాలను భారత సైన్యంతో పోరాటం చేసి రాజ్యాల నుండి భారత దేశంలో విలీనం చేసిన రోజు అని గుర్తు చేశారు. గత తెలంగాణ పాలకులు ఏ రోజు అధికారికంగా జరపలేదన్నారు. ప్రస్తుతం ప్రజాపాలన పేరుతో అక్కడక్కడ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేస్తున్నారని కానీ దేశంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణలో కేంద్ర డిఫెన్స్ మినిస్టర్ రాజనాథ్ సింగ్ హైదరాబాద్లో అధికారికంగా విమోచన దినం జరుపుకోవడం జరిగిందన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా సులానగర్ ప్రాథమిక వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బోడ పుణ్య నాయక్, టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి హతి రామ్ నాయక్, నాయకులు ద్రోసింగ్, చుక్క వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, సేవా పక్షం జిల్లా నాయకురాలు గంగా, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, సురేష్ నాయక్, సత్యం, వెంకటేశ్వర్లు, రాజు, నవీన్, అప్పారావు, రాందాస్, వినోద్, జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



మణుగూరు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు పట్టణ కేంద్రంలో ప్రజాభవన్, ఎమ్ ఎల్ ఎ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవ కార్యక్రమం సందర్భంగా శాసనసభ్యులుపాయం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగరవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా నిజాం పాలనలో ఉన్న తెలంగాణ నిరంకుశత్వాన్ని , బానిస సంకెళ్ళను తెంచుకుని ,అఖండ భారత దేశంలో కలిసిన రోజని గుర్తు చేసారు. తెలంగాణకు స్వేచ్ఛను ప్రసాదించడంలో మన స్ఫూర్తి నాటి సాయుధ పోరాటమే. మా ఆలోచన, మా ఆచరణ ప్రతి ఒక్కటి ప్రజా కోణమే. అందుకే ఈ శుభ దినాన్ని "ప్రజా పాలన దినోత్సవం" గా అధికారికంగా నిర్వహిస్తున్నాన్నారు. ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాలన పారదర్శకంగా ఉండాలన్నారు. అలనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని 24 లక్షల ఎకరాలను, తెలంగాణ ప్రజా పాలన ఎస్సీ ,ఎస్టీ ,బీసీలకు చెందే విధంగా సంస్కరణల ద్వారా అందజేసిందని, పోడు భూములకు పట్టాలు ఇచ్చిందని తెలిపారు.ప్రభుత్వ దినోత్సవంగా సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతుందని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అమలు పరుస్తున్నటువంటి సంక్షేమ పథకాలను విస్తృత స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తెలిపారు. తదనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ ,టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య , మైనారిటీ అధ్యక్షులు రహీం భాషా ,శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కళోత్సవ పోటీలలో 'త్రివేణి విద్యార్థిని ఎం. ధవళ ప్రతిభ

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాఠశాలల కళాఉత్సవ పోటీలలో త్రివేణి పాఠశాల విద్యార్థిని ఎం.ధవళ తన శ్రేష్ఠ ప్రతిభను ప్రదర్శించింది. శాస్త్రీయ నృత్యం (సోలో) విభాగంలో ప్రథమ బహుమతి సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత ఎత్తుకు తీసుకెళ్లింది.ధవళ తన అభినయం, లయబద్ధత, నృత్య భంగిమలతో ప్రేక్షకులను అలరించి, న్యాయనిర్ణేతల మన్ననలను పొందింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ మురళీ కృష్ణ, ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ సింగ్, మూర్తి, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ధవళ విజయాన్ని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## రామానుజం నాగసాయి అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ సరోజా, రాంజీ దంపతులు



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– ఇల్లందు పట్టణ పరిధిలోని 24ఏరియాకు చెందిన రామానుజం నాగసాయి హఠాన్మరణం చెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఇల్లందు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాదావత్ సరోజా, రాంజీ దంపతులు 24ఏరియాలోని వారి నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి సానుభూతి తెలియజేసి అంత్యక్రియల్లో వారు పాల్గొన్నారు. రామానుజం కన్నయ్య కుమారుడైన నాగసాయి చిన్నవయసులోనే పరమవదించడం బాధాకరమని వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ సరోజరాంజీ దంపతులు పేర్కొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం

### – జాతీయ జెండా ఎగరవేసిన ఎంపీడీవో నారాయణ



భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం వేడుకల సందర్భంగా భద్రాచలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ బోగ్గ నారాయణ జాతియా జెండాను ఎగరవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు హైదరాబాద్ సంస్థానం తో పాటు పలు ప్రాంతాలు భారత దేశంలో విలీనం కాకపోవడం వలన అప్పటి హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వీలీనం చేయాలనే అయన ప్రయత్నాలు విఫలమయ్యాయి..అని అన్నారు. ప్రజా పాలన అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రజల అభిప్రాయాలు, ఆకాంక్షలు, సమస్యలను గుర్తించి వాటికి సరైన పరిష్కారం చూపి, సమాజాన్ని సమానత్వం, న్యాయం అభివృద్ధి దిశగా నడిపించడం ప్రజా పాలన యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తెలంగాణ ప్రజా పాలన , 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 77 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 78వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నాం కాబట్టి నేడు జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు.భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర భారత వనిలో 60 ఏళ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగ అవతరించిన తెలంగాణ ఏర్పడిందన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రషీద్, గుండాల పోలీస్ స్టేషన్లో సీఐ రవీందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజు, గుండాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపిఓ శ్యాంసుందర్ రెడ్డి, గుండాల ప్రభుత్వ వైద్యశాలలో ప్రభుత్వ వైద్యులు మనీష్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితోపాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యక్తులు మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాలతోనే హైదారాబాద్ నిజాం సంస్థానం ఇండియన్ యూనియన్ గవర్నమెంట్ లో విలీనమైందని, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. నేటితో 78 సంవత్సరాలు పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు. తెలంగాణకు స్వాతంత్ర్యం సాధించడానికి కృషి చేసిన మహనీయుల సేవలు చిరస్మణీయమని పేర్కొన్నారు.



# సాయుధ పోరాట అమరుల త్యాగాలు వృధాకానివ్వం

**-అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజావ్యతిరేక పాలనపై పోరాడాలి**
**-సాయుధ పోరాటంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ పాత్ర శూన్యం**
**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా**
**-సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవం**




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారని పోరాటంలో అమరులైన వారి త్యాగాలను వృధాకానీ ఇవ్వబోమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను పురస్కరించుకొని సిపిఐ పాల్వంచ సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ వద్ద తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలిత అమరవీరులకు పూలమాలలతో నివాళు లర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సదస్సులో సాయిబాబా మాట్లాడుతూ రజాకార్ల లాఠీ దెబ్బలకు తూటాలకు బెదరకుండా నిజాం రాజు కబంధహస్తాల నుండి స్వేచ్ఛ భారతదేశంలో తెలంగాణ విలీనం అయ్యో వరకు కమ్యూనిస్టులు చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు. బిజెపి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఏ సంబంధం లేకుండానే సాయుధ పోరాటంలో మా పాత్ర ఉందని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. దేశంలో కులం, మతం, ప్రాంతం పేరుతో రెచ్చగొట్టి దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు. సాయుధ పోరాటాన్ని కూడా హిందూ ముస్లీంల పోరాటంగా చిత్రీకరించి అమవానపరుస్తున్నారని, ఇలాంటి ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి అసలుసిసలైన వారసులు కమ్యూనిస్టులేని అన్నారు. బ్రిటిష్ రజాకార్లు పాలన కు మించి నేటి పాలకులు ప్రజలపై దమనకాండ కొనసాగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి దొరలు రజాకార్ల మూకలను తరిమికొట్టి ఈ తెలంగాణాకు విముక్తి కలిగించిన కమ్యూనిస్టు యోధుల స్ఫూర్తితో నేటి ప్రజా, కార్మిక వ్యతిరేక ప్రభుత్వ విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయవలసిన గురుతర బాధ్యత కమ్యూనిస్ట్ శ్రేణులపై ఉందన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వీ పద్మజ, వీ కొండలరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, డి చెన్నయ్య, శనగారపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, నరహరి నాగేశ్వరరావు, కొంగర అప్పారావు, బీవీ సత్యనారాయణ, ఇరుకు రామారావు, ఆదినారాయణ, కరీం, పత్తి వేంకటేశ్వర్లు, కోమటి శ్రీనివాసరావు, మురళి నాయక్, ఎస్ కే గౌస్, టైలర్ బాబు, వెంకన్న, అల్లి వెంకటేశ్వర్లులి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపాలిటీలో ప్రజా పాలన దినోత్సవం



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-ప్రజాపాలన దినోత్సవం లో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చింత శ్రీకాంత్ జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ సిబ్బంది అందరూ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుశావళి ఆర్ఐ శ్రీనివాస్, ఏ ఈ నవీన్, ఆలీ, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమమ్ లో భాగంగా ప్రతిజ్ఞ కూడా నిర్వహించడం జరిగింది. పౌరులు అందరు కూడా తమ వంతు బాధ్యతగా పరిసరాల పరిశుభ్రత కు తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**-పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ**



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలో గల పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, పెద్దబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పదని, ఎందరో చేసిన త్యాగాల ఫలితమే తెలంగాణ అని, తెలంగాణ అంటేనే మిశ్రమ సంస్కృతి ఉందని ప్రజా పరిపాలన వైపు అడుగులు వేస్తూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజాపాలన ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు స్వతంత్ర సమరయోధులకు జోహార్లు తెలిపారు. స్వేచ్ఛ స్వతంత్రం ప్రజాస్వామ్యం మన సొంతం కావడానికి తెలంగాణ గడ్డమీద ఎంతోమంది త్యాగాలు చేశారు. ఆ త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది పలికిందని వివరించారు. నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం పైనే దృష్టి పెట్టి, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అంచెలంచెలుగా లబ్ధిదారులుకు సంక్షేమ ఫలాలు అందిస్తూ విజయవంతంగా ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి, రైతులకు భరోసా కల్పించామని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, పెద్దమ్మగుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, ఆర్టీఐ బోర్డు సభ్యులు జోషి, సుజాతనగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, కేకే శ్రీను, నాగరాజు, కసనబోయిన లక్ష్మణ్, జానీ భాయ్, తలుగు అనిల్, కున్సోత్ కిషన్, సుందర్ లాల్ కోరి, పూనెం శ్రీను, మహిళా నాయకులు వాణి రెడ్డి, హైమవతి, జోగు రమాదేవి, ఐవైసి నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి గులాం మతిన్, పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎంఆర్ఎఫ్ పథకం

**-12 మందికి రూ 3లక్షల 58వేల విలువైన చెక్కుల పంపిణి**

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రైవేట్ ఆస్పత్రులలో పలు వ్యాధులతో చికిత్స పొందిన 12 మంది లబ్ధిదారులకు రూ 3 లక్షల 58వేలు విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, పెద్దబాబు, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, పలు ఆసుపత్రులలో చికిత్స పొందిన వారికి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి వీలైనంత త్వరగా సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందేలా చేశారని, అంతేకాక అనునిత్యం కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సంక్షేమ పథకాలు అందించడంలో ఆయన చేస్తున్న కృషి చేస్తున్నారన్నారు. ఎంతో మంది సకాలంలో చికిత్స పొందలేక ప్రైవేట్ ఆస్పత్రిలలో అప్పులు చేసి, ఖర్చు పెట్టుకున్న బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మగుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, ఆర్టీఐ బోర్డు సభ్యులు జోషి, సుజాతనగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, కేకే శ్రీను, జానీ భాయ్, తలుగు అనిల్, కున్సోత్ కిషన్, సుందర్ లాల్ కోరి, పూనెం శ్రీను, ఐవైసి నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి గులాం మతిన్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం..

అన్నపురెడ్డిపల్లి,సూర్య(మేజర్‌న్యూస్)- మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఎస్హెచ్ఓ చంద్రశేఖర్, తహశీల్దార్ కార్యాలయం తహశీల్దార్ జి పుల్లారావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి,, మహాత్మ జ్యోతిబా పూలే బీసీ డిగ్రీ గురుకుల కళాశాలలో ప్రత్యేక అధికారి షేక్ బురాన్, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ప్రియాంక, పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ చరిత్ర, ఆనాటి నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కొరకు పోరాడి అమరులైన మహోన్నత వ్యక్తుల గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో కార్యాలయాల సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన ప్రాంత విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**-భద్రాద్రి జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ నిర్మిస్తాం**
**-రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరావు**










**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)** – గిరిజన ప్రాంత విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండలపరిధిలోని గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలసి సందర్శించి నూతనంగా రూ 2 కోట్లతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం రూ 8.60లక్షలతో నిర్మించనున్న ఉపాధ్యాయుల క్యాటర్స్, హాస్టల్ గదులకు శంకుస్థాపన చేశారు.ఈ క్రమంలోనే అడ్వాంటా మొక్క జొన్న విత్తన కంపెనీ సహకారంతో రూ 21లక్షలతో నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్, కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ గిరిజన ప్రాంత విద్యార్థులు విద్య పై దృష్టి సారించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. గిరిజన ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని ,తాను చదువుకునే రోజుల్లో నడిచి పాఠశాలకు వెళ్ళేవాడినని, పై చదువులు చదవడానికి దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకున్నానని గుర్తు చేశారు.తనకు అవకాశం వచ్చినప్పుడల్లా దమ్మపేట మండలంలో ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించి పాఠశాలలు, కళాశాలలు కట్టించానని, గండుగులపల్లికి ఏకలవ్య పాఠశాలను పోరాడి తీసుకువచ్చానని తెలిపారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ని నెలకొల్పబోతున్నామని ,ఆ యూనివర్సిటీకి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెడుతున్నట్లు తెలిపారు. దమ్మపేట మండలాన్ని అన్ని రంగాల్లో ప్రథమస్థానంలో నిలిపానన్నారు. అనంతరం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే ఐన మరుక్షణం తొలి సంతకం విద్య , వైద్యం పైనే పెట్టానని,పాఠశాలల అభివృద్ధి కోసం నేను సైతం చేయూత కార్యక్రమాన్ని చేపట్టానని, ఈ కార్యక్రమం ద్వారా నియోజక వర్గం లోని అనేక పాఠశాలలకు మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. నేను సైతం చేయూత కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టేబుల్ టెన్నిస్ యూనిట్ ను ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా అంగన్వాడీ టీచర్లకు నూతన దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ , జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా వైద్యాధికారిణి జయలక్ష్మి, జిల్లా పరిపాలన అధికారి విద్యా చందన ,జడ్పీ సీఈఓ నాగలక్ష్మి , డీసీహెచ్ఓ రఘుబాబు, డీఏఓ బాబురావు దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి , సొసైటీ చైర్మన్ యెల్లిన రాఘవరావు , కాంగ్రెస్ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు....

-విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు...



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-ప్రపంచపు తొలి వాస్తు శిల్పి సృష్టికర్తగా పేరొందిన విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవాన్ జయంతిని విశ్వబ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో నిర్వహించి,విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని, కమ్మరి, వడ్ల, స్వర్ణకార, శిల్ప, కంచరి వంటి వివిధ వృత్తులను సృష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేసుకునేందుకు ఆయన చేసిన సేవల పట్ల విశ్వకర్మ జయంతిని నిర్వహించనున్నట్లు విశ్వబ్రాహ్మణులు తెలిపారు. టేకులపల్లి విశ్వబ్రాహ్మణులు తౌడోజు బిక్షమయ్య, ధర్మపురి శ్రీనివాసచారి, పర్వతపు ఉపేంద్ర చారి ,బొడ్డుపల్లి బ్రహ్మచారి, కట్టుకోజ్వాల సురేష్ , ఉరిమెళ్ళ యాదచారి, వజ్రాల పరిపూర్ణ చారి, చంద్రగిరి రాధాకృష్ణ పాల్గొన్నారు.

## రాంపులు ఏర్పాటు చేసిన మాజీ కౌన్సిలర్ బండారి



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-మున్సిపాలిటీ పరిధిలోని 58వ డివిజన్(పాత 35 వార్డు) సెంట్రల్ లైటింగ్ నిర్మాణంలో భాగంగా రోడ్డు వెడల్పు చేసి పిండిమిల్లు నుంచి వివేకానంద స్కూలు వరకు మూడు సందులలో రాంపులు కట్టకుండా వదిలేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకువెళ్లిన ర్యాంప్ నిర్మాణం చేయలేమని తెలిపారు. ప్రజలు వారు నివాసాలు వెళ్లడానికి చాలా ఎత్తుగా ఉండటం వల్ల ఆ ప్రాంతంలో ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు ప్రక్కన ఆటో, టు వీలర్ బైక్ పెట్టి వెళ్లాల్సి వస్తుంది బండి కూడా బయట పెడితే ఎవరు దొంగలు ఎత్తుకెళ్తారని భయంతోటి కూడా ప్రజలు ఉన్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ పనులలో జాప్యం జరుగుతుందని తెలిసిన తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి తన సొంత ఖర్చులతో మూడు ర్యాంపుల నిర్మాణం చేయించారు. ర్యాంపులు ఏర్పాటు చేయడం వలన ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రజినీకాంత్, నరసింహ, కాళి,ప్రవీణ్, ప్రదీప్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.



## అడవిలో కొత్త పోడు నరికిన వ్యక్తిపై కేసు నమోదు

**-ఫారెస్ట్ అధికారుల అదుపులో అడవి పందిని వేటాడిన వ్యక్తి**
**-అటవీ చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:ఎఫ్డిఓ కోటేశ్వరరావు**
**-సంఘటనలపై విచారణ చేపట్టిన ఫారెస్ట్ టాస్క్ ఫోర్స్ అధికారులు**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ చట్టాలను ఉల్లంఘించిన వేర్వేరు ఘటనలలో ఇద్దరు వ్యక్తులపై ఫారెస్ట్ అధికారులు కేసులు నమోదు చేసారు.బుధవారం ఫారెస్ట్ డివిజన్ అధికారి కోటేశ్వరరావు వివరాలను వెల్లడించారు. జూలూరుపాడు రేంజ్ పరిధిలోని రాజారావుపేట సెక్షన్,రాజారావు పేట బీట్ 35 కంపార్ట్ మెంట్ లో భీమ్లా తండా కు చెందిన నునావత్ రమేష్ అనేవ్యక్తి అటవీ చట్టాలను ఉల్లంఘించి 124 చెట్లను తొలగించడాన్ని గుర్తించిన ఫారెస్ట్ అధికారులు అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.నరికిన చెట్ల విలువ సుమారు 23 వేల రూపాయల విలువ చేస్తుందని తెలిపారు.

**-పాపకొల్లు బి బీట్ లో అడవి జంతువుల వేట**

జూలూరుపాడు అటవీ రేంజ్ పాపకొల్లు బి బీట్ 31వ కంపార్ట్మెంట్ లో చత్తీస్గఢ్ రాష్ట్రం గుత్తి కోయ తెగకు చెందిన కొవసి రామ అనే వ్యక్తి అడవి పందిని వేటాడన్న విశ్వసనీయ సమాచారంతో ఫారెస్ట్ అధికారులు అత్యంత చాకచక్యంగా అతన్ని అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు.గుత్తి కోయ వ్యక్తి రామ వద్ద నుంచి సుమారు కేజీన్నర పంది మాసాన్ని స్వాధీనం చేసుకుని ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారని తెలిపారు.అటవీ చట్టాలను ఉల్లంఘించి అక్రమంగా పోడు నరికినా..అడవి జంతువులను వేటాడినా..కఠిన చర్యలు తీసుకుంటామని,ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అటవీ చట్టాలని పటిష్టంగా అమలుపరుస్తామని హెచ్చరించారు.జరిగిన సంఘటనలపై రామవరం రేంజ్ ఎఫ్ఆర్ఓ,టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ శ్రీనివాస్ రావు,ఎఫ్ఎస్ఓ,టాస్క్ ఫోర్స్ సిబ్బంది లోక్ నాథ్,రాఘవ విచారణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ వో జి ప్రసాదరావు,ఎఫ్ఎస్ఓ లు మల్లయ్య,హారిక,ఎఫ్బిఓ లు రహీం,విజయలక్ష్మి,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ అంటేనే త్యాగాల గడ్డ, పోరాటాల అడ్డ అని మాజీ ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. బుధవారం జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిండిగల రాజేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణలో మరోసారి సంక్షేమ, అభివృద్ధి రాజ్యం రావాలని, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామిక రాజ్యం రావాలని కేసీఆర్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తూనే ఉంటామని తెలిపారు. ఒకవైపు రైతన్నలు యూరియా లేక ఇబ్బందులు పడుతుంటేరాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉందని విద్యార్థులు స్కాలర్షిప్ లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పైన భారత రాష్ట్ర సమితి పోరాడుతూనే ఉంటుందన్నారు. ఈ రోజును జాతీయ సమైక్య దినోత్సవంగా జరుపుకుందామని, ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, జిల్లా పార్టీ నాయకులు సంకుబాపన అమ అనుదీప్, కొట్టి వెంకటేశ్వరరావు, చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాదవత్ శాంతి, తోగరు రాజశేఖర్, హుస్సేన్, ముత్యాల రాజేష్, రంగరాజు రాజేష్, పోతురాజు రవి, ఇక్బాల్, కనక రాజు, బావు సతీష్ యాదవ్, సింధు తపస్వి, సురేష్ యాదవ్, మూడు జయరాం, బూర్గంపహాడ్ మండల ప్రెసిడెంట్ రమణారెడ్డి, మణుగూరు మండల ప్రెసిడెంట్ కుర్రు నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ నూకారపు రమేష్, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ ఎర్పుల సురేష్, బిసి సెల్ ప్రెసిడెంట్ అక్కి నర్సింహారావు, సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, వట్టం రాంబాబు, ఆవుల నర్సయ్య. బానోత్ శ్రీనివాస్.అఖిల్ మహర్షి, పూర్ణ చందర్ , లవుడియా పూర్ణ , జానీ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధికి దోహదపడేలా ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలు నిర్మితం కావాలి

**-శాస్త్రీయ విద్యా విధానం కొరకు ఉద్యమించాలి**
**-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి హరిలాల్**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం పట్టణంలోని ఉర్ధూఘర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ రెండవ రోజు ప్రతినిధుల సభ ముందుగా పి.డి.ఎస్.యూ బిగి పిడికిలి జెండా ను జిల్లా నాయకుడు డి అరుణ్ ఎగురవేశారు. అనంతరం సభ ప్రారంభ ఉపన్యాసం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ చేసారు. సమాజ ప్రగతి ప్రశ్నలోనే దాగుందని, ఆ ప్రశ్నించేతత్వం విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని, ఆ సందర్భంలోనే జరిగే ఉద్యమాలు సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించేలా ఉండాలని, అందుకు నాయకత్వం వహించే ఆలోచనలు విద్యార్థి దశలోనే అలవరుస్తాయని. ప్రపంచీకరణ లో భాగంగా విద్య వ్యాపార సరుకుగా మారి మానవ విలువలను కోల్పోతుందని ఈ సందర్భంలోనే శాస్త్రీయ విద్య విధానం కొరకు విద్యార్థులు సంఘటితమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ విద్య అనేక సమస్యలను ఎదుర్కొంటుందని, విద్యారంగ సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, విద్యారంగానికి నిధులను తగ్గిస్తూ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తున్నారని, తక్షణమే ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వలను కోరారు.గిరిజన విద్యార్థులు ఎక్కువ శాతం ఉన్న మన జిల్లాలో నేటికీ పూర్తిస్థాయిలో వారికి నాణ్యమైన విద్య అందటం లేదని, అరకొర విద్యా అందిన ఉపాధి కరువైందని అందరికీ విద్యా, ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలని వారు తెలిపారు.ముఖ్యంగా సమాజంలో మూఢనమ్మకాలు, విష సంస్కృతి పెరిగిపోతుందని, విద్యార్థులు ఎక్కువ శాతం అటు ఆకర్షితమై తమ జీవితాలను తప్పుదారిలో ప్రయాణించేలా గురవుతున్నారని, తప్పుడు దూరాలవాట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పెరిగిపోతున్న అవినీతి, అక్రమాలతో దేశ అభివృద్ధి సాధ్యం కావడం లేదని అవినీతి రహిత సమాజం కొరకు విద్యార్థులు ఉద్యమించాలని వారు తెలిపారు.ఈ సభలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబ ప్రస్తుత విద్యారంగ పరిస్థితులపై ప్రసంగించారు.జిల్లా కార్యదర్శి జె గణేష్, నాయకులు విజయ్, అరుణ్, రాజేశ్వరి, దీపిక, పల్లవి, జీవన్, రాజేష్, సందీప్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అంకల గారడితో లాభాలను తక్కువ చూపెట్టే ప్రయత్నం

**-కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ సమావేశంలో కాపు కృష్ణ**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- గత సంవత్సరం లాగానే లెక్కలు తారుమారు చేస్తూ అంకల గారడితో లాభాలను తక్కువ చూపెట్టే ప్రయత్నం జరుగుతుందని తెలంగాణ సంఘం ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ ఆరోపించారు. బుధవారం కొత్తగూడెం ఏరియా రామవరం టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కాపుకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గత సంవత్సరం లాగానే లెక్కలు తారుమారు చేస్తూ అంకల గారడితో లాభాలను 4701కోట్లలో 33% ఇస్తామని ప్రకటన చేస్తూ రూ 2289 కోట్లను పక్కనపెట్టి రూ 2412కోట్లను మాత్రమే పంపిణి చేయడం జరిగిందని ఆరోపించారు. 2412 కోట్లలో 33%పంచాగా 67%మరల సింగరేణి సంస్థ డెవలప్ మెంట్ కొరకే పక్కన పెట్టారు. ఈ లెక్కన చుస్తే 16.9% మాత్రమే పంచారు. గత 12సంవత్సరాలనుండి టీబీజీకేఎస్ రికేజీనైజ్ యూనియన్ ఉన్నప్పుడు 16%నుండి 32%వరకు నికర లాభంలో పంచడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు తక్కువ చూపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. యాజమాన్యం, ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లుగా యాజమాన్యం నడుచుకోవడం జరుగుతుందన్నారు. అందుకనే గత సంవత్సరం ఆడిట్ షీట్ ను ఇప్పటివరకు విడుదల చేయలేదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) నాయకులు ఆరోపించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసి 6 నెలలు కావస్తున్న సింగరేణి యాజమాన్యం ఇప్పటివరకు ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వాస్తవ లాభాలను తెలియపరచకపోవడం దుర్మార్గమని, గతంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మీటింగ్ జరిగినప్పటికీ వాస్తవ లాభాలను తెలియపరచక పోవడం పలు అనుమానాలతో పాటు భారీ ఎత్తున కుట్ర జరుగుతుందని భావించవచ్చున్నారు. వాస్తవానికి ప్రభుత్వ రంగ సంస్థలు పబ్లిక్ సెక్టార్లు క్రిందకు వచ్చే పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఆర్థిక సంవత్సరంలో ప్రతి త్రీ నెలలకు ఒకసారి ఆ పరిశ్రమ ఉత్పత్తి, ఉత్పాదకత ల లాభనష్టాలను తెలియపరచాల్సి ఉంటుందని, కానీ సింగరేణిలో విచిత్రం ఏమిటంటే ఆరు నెలలు గడిచిన వాస్తవాలను ప్రకటించకపోవడం వింత ప్రక్రియగా మిగిలిపోయిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి వచ్చిన నికర లాభాలను ప్రకటించకుండానే సిఎస్ఆర్ డిఎంఎఫ్టి, నిధులను యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా నిబంధనలు పక్కన పెట్టి ప్రకటిస్తున్నదన్నారు. రెండు రోజులు క్రితం రాష్ట్రంలో 33 జిల్లాల గాను రూ.146.70 కోట్లను సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అంతేకాకుండా సిఎస్ఆర్ నిధుల కింద సింగరేణికి సంబంధంలేని సివిల్ ప్రిపేర్ అభ్యర్థులకు, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణకు కోట్లాది రూపాయలను నిబంధనలు విరుద్ధంగా ప్రకటించడం జరిగినదని, ఈ గణాంకాలను పరిశీలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి (2024-25) సుమారుగా రూ.6400 కోట్ల లాభాలు వచ్చినట్టుగా తెలుస్తుందన్నారు. యాజమాన్యం వెంటనే ఈ వాస్తవ లాభాలు రూ.6400 కోట్లను ప్రకటించి నికర లాభాల నుంచి ఎటువంటి కటింగ్ లేకుండా 35 % లాభాల వాటను వెంటనే ప్రకటించి సత్వరమే ఉద్యోగులకు అందజేయాలని అలాగే దసరా సెలవు అక్టోబర్ 2 నుంఛి 3,తేదికి మార్చాలని ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించాలని కాపుకృష్ణ డిమాండ్ చేశారు. లేనియెడల ఈ నెల 22న హైదరాబాద్ నగరంలోని సింగరేణి భవన్ ను ముట్టడిస్తామని అప్పటికి ప్రకటన చేయకపోతే న్యాయ స్థానాలను ఆశ్రయించైనా సరే కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య, నాయకులు వసికర్ల కిరణ్, మురళి, బోరింగ్ శంకర్, ఈశ్వర్, అరుణ్ అశోక్, కుమార్, వెంకటేష్, సూరజ్, సూర్యనారాయణ, శ్రీనివాస్, అనుదీప్, రాజేష్, శ్రీకాంత్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.ఽ

# అన్నదాతలకు అన్నం అందించిన కాంపెల్లి కనకేష్ పటేల్.

**- 3 వ రోజు మండల రైతులకు భోజన వసతి ఏర్పాటు**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- యూరియా బస్తాల కోసం పాల్వంచ మండలం, జగన్నాధపురం గ్రామంలోని రైతు వేదిక వద్ద ఉదయం నుండి క్యూ లైన్లో వేచి ఉన్న పాల్వంచ మండల రైతులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ మూడవ రోజు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ మండలంలోని దూర ప్రాంతాల రైతులు జగన్నాధపురం రైతు వేదిక వద్దకు యూరియా కోసం ఉదయాన్నే వచ్చి క్యూ లైన్ లో సాయంత్రం వరకు వేచి ఉంటున్నారని అందుకే వారికి మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేశానని తెలిపారు. అన్నం పెట్టే రైతుల కడుపు నింపడం చాలా సంతృప్తిగా ఉన్నదని, రైతులు తృప్తిగా భోజనం చేసి మనస్ఫూర్తిగా వారు ఆశీర్వాదాలు, దీవెనలు అందిస్తున్నారని వారు అందించే ఆశీర్వాదాలు, దీవెనలు తనకు చాలా సంతృప్తినిస్తున్నాయని రాబోయే రోజులలో రైతులు ఇలాగే ఇబ్బంది పడితే వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేస్తానని ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని చూసిన తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, సమాజంలోని సహృదయం గల దాతలు యూరియా బస్తాల కోసం వేచి ఉంటున్న రైతులకు ఏదో ఒక విధంగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

**-ప్రతిరోజు రైతులకు యూరియా అందించాలి - కాంపెల్లి కనకేష్ పటేల్**

పాల్వంచ పట్టణ, మండల ప్రాంతంలో 20 వేల మందికి పైగా రైతులు వ్యవసాయం చేస్తున్నారని, పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్దకు, జగన్నాధపురం రైతు వేదిక వద్దకు రోజు సుమారు 500 మందికి పైగా రైతులు వచ్చి క్యూలైన్లలో వేచి ఉంటున్నారని ఈరోజు పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్ద యూరియా లేకపోవడంతో సరఫరా చేయలేదని 200 మంది పైగా రైతులు ఉదయం నుండి యూరియా ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సొసైటీ కార్యాలయం వద్ద కానీ, జగన్నాధపురం రైతు వేదిక వద్ద కానీ రైతులకు ఒక బస్తా యూరియా మాత్రమే ఇస్తున్నారని ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి చూసి ఆ ఒక బస్తా యూరియా కూడా దొరకక కొంతమంది వెను తిరుగుతున్నారని, 5 ఎకరాలు, 10 ఎకరాలు వ్యవసాయం చేసే రైతుకి ఒక బస్తా యూరియా ఇస్తే ఏమి సరిపోతుందని వారు ఎన్ని రోజులు యూరియా కోసం వేచి ఉండాలని, సంబంధిత అధికారులు శ్రద్ధ తీసుకొని పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్ద మరియు జగన్నాధపురం రైతు వేదిక వద్ద రైతులకు ప్రతిరోజు యూరియా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి రైతుకి రెండు యూరియా బస్తాలకు పైగా ఇచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, కొట్టె రాఘవేంద్ర (రవి) గంగాధరి పుల్లయ్య, పోసారపు అరుణ్, కుమ్మరికుంట్ల వినోద్, గజ్జెల రితిక్, కాంపెల్లి నవీన్, కూరెల్లి మురళి మోహన్, చిన్నకర్పున్ ప్రవీణ్, తోట సతీష్, గిద్దలూరి శివ సాయి తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని నరేంద్ర మోడీకి మొక్కలు నాటి పుట్టినరోజు శుభాకాంక్షలు

**-1203 వ మొక్కను నాటిన ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్**



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో గత మూడు సవంత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతిరోజు చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్ మొక్కలు నాటుతున్నారు. ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా వారు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని వారికి భగవంతుడు దేశాన్ని గొప్పగా పరిపాలించే శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సీడ్ మ్యాన్ ఆఫ్ ఇండియా హరినాథ్ తో అదేవిధంగా తన స్నేహితులతో కలిసి పనస మొక్కలను నాటి ప్రధాని నరేంద్ర మోడీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య

గురువారం 18 సెప్టెంబర్ 2025

# కమ్యూనిస్టుల త్యాగాలతోనే తెలంగాణ విలీనం చరిత్రను వక్రీకరిస్తే జాతి

- పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం
- తెలంగాణాసాయుధపోరాట వార్షికోత్సవ సభలో బాగం
- ఖమ్మంలో కదం తొక్కిన సి.పి.ఐ శ్రేణులు




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ 17 సెప్టెంబర్ :**

కమ్యూనిస్టుల త్యాగాలతోనే భారతదేశంలో తెలంగాణా విలీనమైందని ఇందులో మరో అభిప్రాయానికి తావులేదని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు స్పష్టం చేశారు. తెలంగాణ పోరాట చరిత్రను, కమ్యూనిస్టుల త్యాగాలను వక్రీకరిస్తే జాతి క్షమించదని ఆయన హెచ్చరించారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ ముగింపుసభ బుధవారం ఖమ్మం లోని జెడ్పీ మీటింగ్ హాల్లో జరిగింది. అంతకు ముందు సి.పి.ఐ శ్రేణులు కదంతొక్కాయి. పాత బస్టాండ్ సెంటర్ నుంచి జెడ్పీ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. జనసేవాదళ్ కార్యకర్తలు నిర్వహించిన కవాత్ పట్టణ, నగర ప్రజలను ఆకట్టుకుంది. వైరా రోడ్ అరుణావర్ణం పులుముకుంది. జెడ్పీమీటింగ్హాల్లో జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణా సాయుధపోరాటం నాటి సామాజిక, ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన లేని వారు ఇది మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ ముస్లిం అయినప్పటికీ ఆయన కింద ఉన్న జమిందార్లు, జాగిరుదారుల, పటేల్లు, పట్వారీలు 95 శాతం హిందువులేనని ఆయన తెలిపారు. వీరి చేతుల్లోనే ఎక్కువ భూమి ఉండేదని, గ్రామీణ ప్రాంతాలలో వీరి అరచాకాలు ఎక్కువగా ఉండి ప్రజల మాన ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేదికాదన్నారు. దీనికి తోడు భాషాపరమైన ఇబ్బంది కూడా ఒక కారణమైందని హేమంతరావు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నిజాం రాజు స్వతంత్ర రాజుగా ప్రకటించుకున్నారని ఆ సమయంలో 1947 సెప్టెంబర్ 11న ఆంధ్ర మహాసభ సి.పి.ఐ ఎ.ఐ.టి.యు.సి పక్షాన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూమోహినుద్దీన్లు సాయుధపోరాటానికి పిలుపు నిచ్చారన్నారు. సామాన్యులు సాయుధలై పోరాడారని కర్ర, వడిసెల, గొడ్డలి ఆయుధాలుగా చేబూని ప్రజలు పోరాడారాని ఆ పోరాట ఫలితంగా నైజాం గద్దెదిగక తప్పదన్నారు. అప్పటి కేంద్రప్రభుత్వం కుట్రపూరితంగా చాటుమాటు వ్యవహారాలతో మిర్ ఉస్మాన్ అలీ ఖాన్తో రహస్య ఒప్పంద కుదుర్చుకుందన్నారు. తెలంగాణ కమ్యూనిస్టులపరం అవుతుందని దేశంలో పలు చోట్ల ఉద్యమాలకు ప్రేరణగా నిలుస్తుందని భావించి యూనియన్ సైన్యాలను తెలంగాణకు పంపించారని హేమంతరావు ఆరోపించారు. యూనియన్ సైన్యాలు ప్రవేశించి నిజాంకు వ్యతిరేకంగా పోరాడలేదని, కమ్యూనిస్టు యోధులను యూనియన్ సైన్యాలు హతమర్చాయని హేమంతరావు తెలిపారు. నిజాం రాజును రాజ్ ప్రముఖ్ గా గుర్తించి రాజభరణం ఇచ్చిన పటేల్ పరమ కిరాతకుడు ఖాసీం రజ్విన్ సైతం సురక్షితంగా బయటకు పంపించిన ఘటనలను మరిచి చరిత్రను వక్రీకరిస్తున్నారని తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాటం లేకుంటే తెలంగాణ దేశం మధ్యలో మరో కాశ్మీర్లో రగులుతుండేదన్నారు. సాయుధ పోరాటం ద్వారా లబ్ధి పొందేందుకు ఒకరు విమోచన అంటే మరొకరు సమైఖ్యతా దినోత్సవంమని, మరొకరు ప్రజా పాలన దినోత్సవమని చరిత్రను వక్రీకరించి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.ఎవరు ఏమి చెప్పినా కమ్యూనిస్టుల త్యాగం, పోరాటం లేకుడండా విలీనం జరగలేదన్నారు. మతోన్మాద శక్తులు తమకు సంబంధం లేని తెలంగాణ పోరాటంలో పోరాట చరిత్ర కోసం ప్రాకులాడటం సరైందికాదన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఒకపక్క వ్యవసాయ రంగ సంక్షోభం వట్టిపోయిన ఉద్యోగ, ఉపాధి కల్పనా రంగాలు పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, మతోన్మాధం తదితర అంశాలపై బహుముఖ పోరాటాలు నిర్వహించడమే అమరులకు సరైన నివాళి అన్నారు. సి.పి.ఐ జిల్లా సహాయకార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా, సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితిసభ్యులు యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, బి.జి. క్లైమెంట్, మహ్మద్ సలాం. అజ్మీర రామ్మూర్తి తదితరులు. పాల్గొన్నారు.




**రెడ్ షర్ట్ వలంటీర్ల కవాత్ – భారీ ప్రదర్శన**

సాయుధ పోరాటవారోత్సవాల ముగింపును పురస్కరించుకొని ఖమ్మంలో సి.పి.ఐ శ్రేణులు కదం తొక్కాయి. వందలాది మంది జనసేవాదల్ కార్యకర్తలు కవాత్ నిర్వహించారు. ఎర్రజెండా చేబూని నినాదాలు చేస్తూ సాగిన ఈ కవాత్ నగర ప్రజలను ఆకర్షించింది. పాత బస్టాండ్ సెంటర్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన అంబ్కేర్ సెంటర్ మీదుగా జెడ్పీ మీటింగ్ హాల్ వరకు సాగింది. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. సి.పి.ఐ కవాతో వైరారోడ్ అరుణావర్ణమైందని.

# రైతులకు సేవ చేసుకునే భాగ్యాన్ని అందించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు

**-ఎమ్మెల్యే దంపతులకు రుణపడి ఉంటా, -ఏ ఎం సి మార్కెట్ చైర్మన్ భాగం**

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవసాయం మార్కెట్ ఫోరం ఉపాధ్యక్షులుకి ఘన సన్మానం**

**కల్లూరు సెప్టెంబర్17(సూర్య న్యూస్):**

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులుగా భాగం నీరజాదేవి ఎన్నిక పట్ల కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. బుధవారం కల్లూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ కి సాలువలతో సత్కరించి బొకేలు అందించి మిఠాయిలను పంపిణీ చేశారు. కల్లూరు మండల వ్యాప్తంగా ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని భాగం దంపతులను ఘనంగా సత్కరించారు కల్లూరు, వి యం బంజర్ రైతులకు సేవ చేసే భాగ్యాన్ని అదృష్టాన్ని కల్పించిన సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద లకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, రైతు కుటుంబంలో జన్మించి, రైతు బిడ్డగా రైతులకు కష్టాలలో పాల్గొంటూ రైతులకు కావాల్సిన సౌకర్యాలను వ్యవసాయ మార్కెట్ ద్వారా సేవలు అందించడమే కాక ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ల ఫోరంలో ఉపాధ్యక్ష పదవిని నాకు వరించేలా మట్ట దంపతులు ఎనలేని కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కల్లూరు మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# శంభు లింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా 'యార్లగడ్డ'

**– ఘనంగా ప్రమాణ స్వీకార మహెూత్సవం**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

బోనకల్ గ్రామంలోని స్థానిక శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి యార్లగడ్డ శ్రీనివాసరావు బుధవారం ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి పదవి ప్రమాణ స్వీకారం చేశారు. నూతన ఆలయ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు పదవీ ప్రమాణ స్వీకారం అనంతరం ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి శంభు లింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా పదవి ప్రమాణ స్వీకార మహెూత్సవం గావించిన ఆలయ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు తోపాటు ధర్మకర్త మండలి సభ్యులను, మాజీ ఆలయ చైర్మన్ మరీదు తిరుపతయ్య ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన ఆలయ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, తనకు ఆలయ కమిటీ చైర్మన్ గా ఎంపిక చేసిన పెద్దలందరికీ, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర ఆత్మ కమిటీ చైర్మన్ రామకోటేశ్వరరావు, నాయకులు గాలి దుర్గారావు, పోటు వెంకటేశ్వర్లు, గుండపనేని సుధాకర్ రావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, పాసంగులపాటి కోటేశ్వరరావు, బిపి నాయక్, బండి వెంకటేశ్వర్లు, సంజీవరావు, పాసంగులపాటి అనిల్, అంతోటి వెంకటేశ్వర్లు, స్వామి, వరికూటి వెంకటి, జ్వాలా వేణు శ్రీకాంత్, హైమావతి, వరలక్ష్మి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమడెంపల్లిలో అధ్వనంగా,అంతర్గతరహదారులు

**-గ్రామపంచాయతీలకు నిధులు విడుదలచేయాలని – సీపీఐ(ఎం)**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 17) మండలంలోని చిన్నమడెంపల్లి గ్రామపంచాయతీలో అంతర్గతరహదారులు అధ్వానంగా ఉన్నాయని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం చిన్నమడెంపల్లి పంచాయతీ, పెద్దమడెంపల్లిలో సమస్యలపై సర్వే నిర్వహించారు. ప్రధాన రహదారి తప్ప మిగతా రహదారులపై నడవలేని పరిస్థితి ఉంది. ప్రధాన రహదారి సీసీ రోడ్డు మూడునాళ్లకే బీటలు వారిపోయింది. రాత్రి సమయంలో వాహనదారులు రోడ్డు పగుళ్లలో చిక్కుకోని ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. ఈసందర్భంగా వజ్జా రామారావు మాట్లాడుతూ పంచాయతీలలో చిన్న పనులు చేయటానికి కూడా నిధులు లేక పారిశుధ్య పనులు ఆగిపోయాయన్నారు. దీంతో రహదారులపై నీళ్లు నిలిచి దోమలకు నిలయాలుగా మారాయన్నారు. ప్రభుత్వం స్పందించి పంచాయతీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎజ్జు రత్నం, ఎర్రమల్ల రాజు, దార్ల జయరాజు, దేవరాజు, ఎజ్జు భూషణం, తాకూరి రమేష్, ఎజ్జు పుష్ప తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 18 సెప్టెంబర్ 2025

# ఆరోగ్యకరమైన కుటుంబాలు, సాధికారత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం..

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
-వైద్య, విద్యా రంగాలకు పెద్దపీట
-మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు మెరుగైన సేవలు అందించాలి
-స్వస్థ నారీ.. సశక్తి పరివార్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించిన మంత్రివర్యులు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** ఆరోగ్యకరమైన కుటుంబాలు, సాధికారత సమాజాల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వస్థ నారీ.. సశక్తి పరివార్ కార్యక్రమ అమలుకు పైలెట్ మండలంగా తిరుమలాయపాలెం మండలంలో బుధవారం కార్యక్రమాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ లతో కలిసి తిరుమలాయపాలెం ఏరియా ఆసుపత్రి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ రెండు రంగాలకు పుష్కలంగా నిధులు వెచ్చించి, పేదవారిప్రభుత్వం ఆడబిడ్డలకు అన్ని విధాలుగా అండద ఒడలు అందిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఆడబిడ్డలకు ఎటువంటి ఇబ్బంది, బాధలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది దేవుళ్ళతో సమానమని, భగవం తుని రూపమని, రోగులకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందించాలన్నారు. పేదవారికి, ధనికులతోపాటు మెరుగైన వైద్య సేవలు అందాలన్నారు. తిరుమలాయపాలెం ఏరియా ఆసుఅత్రి 30 పడకల నుండి 50 పడకల కు అప్ గ్రేడ్ అయిందన్నారు. ఆసుపత్రిలో క్రొత్త స్కానింగ్, ఎక్స్-రే మిషన్లు, డెంటల్ చెయిర్ నెలాఖరుకు ఏర్పాటుచే యనున్నట్లు మంత్రి తెలిపారు.మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు చేపట్టిన ఈ కార్యక్రమం 15 రోజుల కార్యక్రమంలా కాకుండా చిత్తశుద్ధి తో చేపట్టాలని మంత్రి అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఇట్టి కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపడతారని అన్నారు. ఆశాలకి లక్ష్యాలను ఇచ్చి, ప్రతి ఒక్క మహిళ, పిల్లలు పరీక్షలు చేయించుకొనేలా చైతన్యం తేవాలన్నారు. వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జీవనశైలి వ్యాధులు పూర్తిగా ముదిరేదాక తెలియదని, సమస్యలు ఉన్నా లేకున్నా పరీక్షల ద్వారా తెలుస్తుందని అన్నారు. స్పెషలిస్ట్ డాక్టర్లతో క్యాంపులు నిర్వహిస్తారని, ఉచిత పరీక్షలు, చికిత్స తో పాటు ఫాలో అప్ చేస్తారని, ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, బుధవారం నుండి ప్రారంభం అయ్యే స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పోషణమాసం 2025 కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. మంత్రి, మండలానికి చెందిన 21 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.అంతకుముందు మంత్రి, ఏరియా ఆసుపత్రి తనిఖీ చేశారు. ఫార్మసీ, ఏఎన్సి ఓపి, మెడికల్ ఓపి, క్యాజువాలిటి విభాగాలను సందర్శించి, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మంత్రి ఆసుపత్రి లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనంలో లీకేజీల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో కావాల్సిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని సదుపాయాల కల్పన చేయనున్నట్లు, మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కల్పించాలన్నారు.మంత్రి పర్యటన లో 1 కోటి 50 లక్షలతో చేపట్టనున్న తిరుమలాయపాలెం- ముల్కలపల్లి హై లెవల్ బ్రిడ్జి అప్రోచ్ మరమ్మత్తు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎం %డ%హెచ్ఓ డా. చందు నాయక్, వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాసరావు, డా. వైదేహి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.









# అగ్రరాజ్యంలో ఆర్యవర్తీయుల అపూర్వ కలయిక

-"క్యాసినో"లో కలర్ ఫుల్ గా యూసిపిఎస్ స్వర్ణోత్సవ వేడుకలు
-హాజరైన 300 మంది ప్రవాస భారతీయులు
-చీఫ్ గెస్ట్ గా ఉపకులపతి ఆచార్య ప్రతాప్ రెడ్డి
-పండుగలా కే.యూ గోల్డెన్ జూబ్లీ వేడుకలు



**ఖమ్మం(తల్లాడ):- సూర్య మేజర్ న్యూస్ :-** కష్ట,సుఖాల నడుమ సాగుతున్న ఈ జీవన పోరాటంలో విద్య,ఉద్యోగం ,పెళ్లి,పిల్లలు, బాధ్యతలతో మునిగితే లుతూ ఉరుకులు,పరుగుల మధ్య కొట్టుమిట్టాడుతున్న జీవితాలు రెండు రోజులపాటు మిత్రులతో ,గురువులతో కలిసి నిన్నటి అనుభవాలను నెమరు వేసుకొని రేపటి పాఠాలను నేర్చుకొని పాత జ్ఞాపకాలతో మనది కానీ దేశంలో మనవాళ్లంతా ఏకమై సందడి చేసి పండుగ వాతావరణాన్ని తలపించిన ఘటన అగ్రరాజ్యమైన అమెరికాలో చోటుచేసుకుంది. కాకతీయ విశ్వవిద్యాలయ ప్రస్థానం 50 ఏళ్ల మైలురాయి చేరుకున్న సందర్భంగా అమెరికాలో ప్రవాస భారతీయులు ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించారు.కాకతీయ విశ్వవిద్యాలయంలో భాగమైన వరంగల్ లోని విశ్వవిద్యాలయ కళాశాల ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో 1976-2025 వరకు అండర్ గ్రాడ్యుయేట్,పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను పూర్తిచేసి అమెరికాలో వివిధ రంగాలలో స్థిరపడిన సుమారు 335 మంది ప్రవాస భారతీయులు కలిసి అట్లాంటిక్ సిటీలోని క్యాసినో లో గల బోగట్ట హోటల్లో యూసిపిఎస్ స్వర్ణోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ స్వర్ణోత్సవ వేడుకల ఏర్పాటును డాక్టర్ సాంబారెడ్డి,పరుచూరి శ్రీనివాస్,తమర విజయ్,యన్నం శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించగా,ముందుగా పారుపల్లి



నేహా అమెరికా జాతీయ గీతాన్ని ఆలపించగా,మన దేశ జాతీయ గీతాన్ని గద్దం ప్రమీల ఆలపించి దేశంపై తమకున్న ప్రేమను చాటు కున్నారు. అనంతరం ఒకరినొకరు తమ యోగక్షేమాలను, వ్యాపారస్థితి గతులను చర్చించుకున్నారు.అనంతరం ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా కే యూ ఉపకులపతి ఆచార్య దర్శనప్రతాపరెడ్డి,కే యూ రిజిస్టర్ ప్రొ"వి. రామచంద్రం లు హాజరై తమ యొక్క అనుభవాలను ప్రవాస భారతీయులతో పంచుకొని తమ విలువైన సందేశాన్ని అందించారు. ఈ వేడుకకు అమెరికాలో స్థిరపడిన భారతీయులతో పాటు,కెనడా, యునైటెడ్ కింగ్డమ్ నుండి కూడా అలనాటి కేయూ విద్యార్థులు పాల్గొన్నారు. వరంగల్ వీడిన తర్వాత తమ సొంత కుటుంబ వ్యవహారంలా ప్రతి ఒక్కరు భావించి తన సమయాన్ని కేటాయించి కార్యక్రమానికి హాజరైనందుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాలలో జాతీయ జెండా ఆవిష్కరణ



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** తిరుమలాయపాలెం మండలంలో గ్రామ గ్రామాలలో ప్రజా పరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గల గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద, మండల కేంద్రంలో గల స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కూచిపూడి జగదీష్ , తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో లూథర్ విల్సన్ ,ఎంపిడిఓ కార్యాలయంలో షేక్ సిలార్ సాహెబ్ , గ్రామపంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు జాతీయ జెండా ను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 న తెలంగాణ లో ప్రజా స్వామిక పాలన శకం ఆరం భమైన సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజా పాలన దినో త్సవాన్ని నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చిందన్నారు. ఎందరో మహనీయుల ఫలితమే రాష్ట్రానికి స్వేచ్ఛ వచ్చి oదన్నారు. రాష్ట్రం కోసం పోరాటం చేసిన మణనీయులను కొనియాడారు.

## ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- మధిర అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు.



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను మధిర పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మధిర అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు అధ్యక్షతన బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గెల్లా సత్యనారాయణ చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు భారత వైపు చూడడానికి నరేంద్ర మోడీ పాలనే కారణమని అన్నారు. 11ఏళ్లుగా నరేంద్ర మోడీ దేశానికి ప్రధానిగా ఎనలేని సేవలు చేస్తున్నారని తెలిపారు. అంతకు ముందు గుజరాత్ రాష్ట్రానికి సీఎంగా బాధ్యత నిర్వహించారని గుర్తు చేశారు. భారత దేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యంగా అహర్నిశలు కష్టపడుతున్న ప్రధాని మోడీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఈ దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు ప్రతి బీజేపీ కార్యకర్త దేశ సేవలో పునరంకితం కావాలని కోరారు. ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి మరో ప్రాణాన్ని కాపాడటం సంతృప్తి నిస్తుందన్నారు.

రక్తదానం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి సమస్యలు ఉండవని అందరూ రక్తదానం చేయటానికి ముందుకి రావాలని విజ్ఞప్తి చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ మధిర మండల మరియు టౌన్ అధ్యక్షులు గద్దం శ్రీహరి చౌదరి, శివరాజ్ సుమంత్ యువ మోర్చా స్వర్ణకట్ల స్వర్ణాకర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండా చంద్రశేఖర్ రెడ్డి, పాపట్ల రమేష్, జిల్లా నాయకులు చిలువేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు కుంచం కృష్ణారావు, మండల నాయకులు మాధవ సాయి, రవీంద్ర, కాశీ రావు, వేణు, మాదిరాజు సాయి, గౌసుద్దీన్, బొల్లారెడ్డి, కాజా మియా, పాల్గొన్నారు.

# బిజేపిదురాలోచన,కుతంత్రాలు అర్థం చేసుకోవాలి



## -తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి
## -వైరా డివిజన్ స్టడీ సర్కిల్ సభ్యులు డాక్టర్ గుడిమెట్ల మోహనరావు

**వైరాసూర్య ఆర్ సి :-**

నీ బాంచెన్ దొరా.. నీ కాల్మొక్త అంటూ దొరలు, భూస్వాములకు ఊడిగం జేసిన తెలంగాణ ప్రజలను ఆత్మగౌరవంతో నిలబెట్టి, బందూక్ చేతబట్టించి, నిరంకుశ పాలకులైన జాగీర్‌దార్లు, భూస్వాములు, పటేల్, పట్వారీలను గ్రామాల నుండి పట్టణాలకు పరుగులెత్తించిన మహత్తర పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని వైరా డివిజన్ స్టడీ సర్కిల్ సభ్యులు డాక్టర్ గుడిమెట్ల మోహనరావు అన్నారు. కొణిజర్ల మండలం స్టడీ సర్కిల్ లో కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం రాసిన వ్యాసం "తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రాముఖ్యత - వాస్తవాలు, వక్రీకరణలు" అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల మోహన్ రావు మాట్లాడుతూ 1946 సెప్టెబర్ నుండి 1951 అక్టోబర్ వరకూ ఐదేండ్ల పాటు తెలంగాణలో సాగిన రైతాంగ పోరాటం 'భూమి సమస్య'ను భారత దేశ రాజకీయ ఎజండాలోకి చేర్చిందని, ఫలితంగా కౌలుదారీ చట్టాలు, భూసంస్కరణల చట్టాలు చేశారని తెలిపారు. ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నైజాం రాచరిక ప్రభుత్వం రద్దు, దున్నే వానికి భూమి, రైతాంగానికి భూమి హక్కులు, వెట్టిచాకిరీ రద్దు, మాతృభాషలోనే విద్యాబోధన ప్రధాన డిమాండ్లతో జరిగిన పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టు యోధుల అమరులు అయ్యారని అన్నారు. ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమి పంచబడిందని, 3 వేల గ్రామాలలో ప్రజారాజ్యం ఏర్పడిందని. భూమి శిస్తు, వెట్టి చాకిరీ ఉర్దూ భాషలో విధ్యా బోధన రద్దు అయ్యింది అన్నారు. బందగీ హత్యతో నిప్పు రాజుకుందని, 'మా భూమి' నాటకం ప్రజల్ని ఉగ్రూతలూగించిందని, ఐలమ్మ ప్రతిఘటనతో రైతాంగానికి ధైర్యం వచ్చిందని, భూస్వాములు, దొరలకు వ్యతిరేకంగా 'ఈ భూమి మనదిరో... ఈ పంట మనదిరో అనే మహొద్యమం ప్రారంభమైందని, దొడ్డి కొమరయ్య అమరత్వంతో తెలంగాణ ప్రజానీకం ఆగ్రహంతో ఊగిపోయి 'దొర ఎవడురో... దొర పీకుడేందిరో...అనే స్థాయికి ఉద్యమం చేరి నిజాం రాచరిక పాలనకు చరమగీతం పాడారని తెలిపారు. ఈ మహత్తర పోరాటాన్ని నేడు వక్రీకరించి ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందువులు జరిపిన పోరాటంగా చిత్రిస్తోందని విమర్శించారు. ప్రజలు భూస్వాములు, దొరల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడారని, ప్రజల్ని పీడించి పీల్చి పిప్పి చేసిన విస్నూర్ దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి, జన్నారెడ్డి ప్రతాపరెడ్డి, కల్లూరు భూస్వామి రాఘవరావు హిందువులేనని అన్నారు. మరోవైపు ఈ రాచరికానికి వ్యతిరేకంగా పోరాడి తన భూమి కోసం ప్రాణాలిచ్చిన బందగీ, రజాకార్లు చేతులు నరికి చంపిన జర్నలిస్టు షోయబుల్లా ఖాన్, ప్రముఖ నాయకుడు ముఖ్దూం మొహియుద్దీన్ వీరంతా ముస్లింలు అయినా నిజాంకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. ఈ పోరాటంలో మతం సమస్య ఆవగింజంత కూడా లేదని, ఉన్నదంతా వర్గ సమస్యే, దోపిడీ సమస్యే అన్నారు. తెలంగాణలో రాజకీయంగా బలపడటం కోసం బిజేపి కుటిల ప్రయత్నాలు చేస్తుందని, మత కలహాలు రెచ్చగొట్టి బలపడాలనేది దాని కుతంత్రమని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని మత పోరాటంగా చిత్రించి రెచ్చగొట్టి హిందువులకు ముస్లింలకు మధ్య చిచ్చు పెడితే తెలంగాణలో బలపడొచ్చనే బిజేపి దురాలోచనను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి కృష్ణ, చెరుకుమల్లి కుటుంబరావు, కొప్పుల కృష్ణయ్య, మోత్కూరి వెంకటేశ్వర్లు, తేలపట్ల కృష్ణ, లింగాల చిన్నదానయ్య, తాతా వెంకయ్య, షేక్ అఫ్జల్ పాల్గొన్నారు.

# రక్తదానామృత మహోత్సవం 2.0

## -ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కాలేజీ లో మహా రక్తదాన శిబిరం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలంలో గల ప్రియదర్శిని మహిళా సాంకేతిక కళాశాలలోఅఖిల్ భారతీయ తెరాపంథ్ యువక్ పరిషత్ ఆధ్వర్యంలో, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం సహకారంతో రక్తదాన్ అమృత్ మహోత్సవ్ 2.0 మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ రక్తదానం ద్వారా మానవతా సేవలో భాగస్వాములు అయ్యారు.కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ రక్తదానం అనేది మనిషి చేయగలిగే అత్యున్నత మానవతా సేవ, ఒక బొట్టు రక్తం మరో ప్రాణాన్ని రక్షించగలదు, మా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది రక్తదానంలో ముందుకు రావడం ఎంతో గర్వకారణమని, ఈ తరహా కార్యక్రమాల ద్వారా యువత సమాజానికి సేవ చేయడం, మానవీయ విలువలను నిలబెట్టడం జరుగుతోంది. ప్రతి ఒక్క విద్యార్థి రక్తదానం చేయడాన్ని ఒక సామాజిక బాధ్యతగా భావించాలి. ఇలాంటి స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ సమాజం కోసం యువత ముందడుగు వేయడం గర్వకారణమని, రక్తదానం శారీరకంగా ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, మనసుకు కూడా అపూర్వమైన సంతృప్తిని ఇస్తుందని , ఈ స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని, ప్రతీ విద్యార్థి సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని తెలిపారు.అకాడమిక్ డైరెక్టర్లు మాట్లాడుతూ రక్తదానం అనేది ఒక అమూల్యమైన సేవ డబ్బుతో కొనలేని, ఎప్పుడూ అవసరం అయ్యే ఈ దానం ప్రతి ఒక్కరూ చేయగలిగిన గొప్ప మానవతా కర్తవ్యమని, ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులలో సామాజిక స్పృహను పెంపొందించడమే కాకుండా, వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు విద్యార్థులు, ఎన్ఎస్ఎల్ వాలంటీర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి రక్త పరీక్షా కేంద్రం కు చెందిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందీప్ మరియు మెడికల్ సిబ్బంది, కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, కల్చరల్ ఇన్చార్జ్ ఆర్ ఎన్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శివరామకృష్ణ ఉప్పల, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట యోధులకు నివాళి...



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్ )**

తనికెళ్ళ గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.వారోత్సవాలు భాగంగా తనికెళ్ళ మెయిన్ రోడ్డు వద్ద ఉన్న స్వర్గీయ గడల సీతారామయ్య స్థూపం వద్ద సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి యాస వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం సభ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గడల భాస్కర్ హాజరై సీతారామయ్య స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కొప్పులకృష్ణయ్య మాట్లాడుతూ ఆనాడు జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో 4వేల మంది అమరులయ్యారని వీర తెలంగాణ సాయుధ పోరాటం ఆధ్వర్యంలో పేదలకు10 లక్షలు ఎకరాలు భూ పంపిణీ కార్యక్రమాన్ని కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలోజరిగిందని గర్వంగా గుర్తుచేశారు.ఆనాటి పోరాటం లో పుచ్చలపల్లి సుందరయ్య, చిర్రావూరి లక్ష్మీ నరసయ్య,మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మ,సంక్రాంతి రామచంద్రయ్య,నల్లమలగిరి ప్రసాద్, గడలసీతారామయ్య పిన్నం సత్యం ,పేరసాని అప్పయ్య, యాస మాణిక్యమ్మ ,ఎంతోమంది మహనీయులు అమరులైనారని యన్నారు.ఈ పోరాటంలో ప్రత్యక్షంగా,పరోక్షంగా నైజాం ప్రభుత్వం ఎన్నో చిత్రహింసలు పెట్టిన కూడా ఏ మాత్రం వెనకడుగు వేయకుండా ప్రాణలసైతం లెక్క చేయకుండా పోరాటంలో పాల్గొని నవతరానికి స్ఫూర్తిగా ఆదర్శంగా నిలిచారని అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి గడలభాస్కర్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వన వీర తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందని దాని ఫలితంగానే ఎంతో మంది పేదలకు భూమి దక్కిందని ఉద్ఘటించారు.భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీలన్నీ విలీనం కావాలని పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని అమరుల ఆశయాల సాధనకై కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు మోతా్కారు వెంకటేశ్వరరావు,తాత వెంకయ్య,రజక సంఘం జిల్లా అధ్యక్షులు,సిపిఎం పార్టీ మండల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు,షేక్ అఫ్జల్,గౌర్రాజు రాములు యాసతిలక్, పెదమల్ల పద్మని తిలకం,పేరసాని సుధా కుమారి,యాస రామారావు తదితరులు పాల్గొని అమరవీరులకు పూలు మాలలు వేసి నివాళులు అర్పించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తిరుమలయపాలెం మాజీ జెడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు షూస్(బూట్లు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై భరోసా కల్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లోనే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశయ్య నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ఇబ్బందులు గురించి ఆయనకు వివరించి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెల్లి సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శాంతమ్మ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో పాటు ఎర్రగడ్డ గ్రామ పెద్దలు మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్, చింతలపూడి రామారావు, నల్లమల్ల కిరణ్ కుమార్, గద్దల సుధాకర్, గుండమల్ల మోహన్ రావు, పాలకుర్తి రమేష్,గద్దల సురేష్, చెరుకుపల్లి ఇసుమదు, గోవింద బన్ను, గోవింద బిక్షం, తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో సుబ్లేడ్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం.

**-తెలంగాణ సాయుధ పోరాటయోధుడు తొలి తరం జర్నలిస్టు సోయబుల్లాఖాన్ విగ్రహానికి పూలమాలలు వేసి నా బిజెపి నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి.**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** తిరుమలాయపాలెం సెప్టెంబర్ 17 తారీకు నుండి అక్టోబర్ రెండో తారీకు వరకు బిజెపి పార్టీ తలపెట్టిన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామం లో బుధవారం బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు త్యాగధనుడు నిర్భయ జర్నలిస్టు సోయబుల్లాఖాన్ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా పది రోజులపాటు జరపతల పెట్టిన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా షోయబుల్లాఖాన్ సొంత గ్రామం లో తొలితరం పాత్రికేయుడు అయినందున ఈ విమోచన దినోత్సవ కార్యక్రమాలను ఇక్కడ నుంచే మొదలుపెట్టడం జరిగింది అని స్వయబుల్లాఖాన్ మొట్టమొదటిసారిగా ఇమ్రోజనే పత్రికా వ్యవస్థను స్థాపించి తెలంగాణ సాయుధ పోరాటాన్ని రజాకారుల దురగాతాన్ని తన కలం ద్వారా గళం ఇప్పి ప్రపంచానికి తెలియజేసిన తొలి తరం పాత్రికేయుడు అలాంటి పాత్రికేయులు



గ్రామంలో నుండి ఈ విమోచన దినోత్సవ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం మాకు ఎంతో గర్వకారణం ఉందని కొండపల్లి లక్ష్మారెడ్డి అన్నారు నైజాం నవాబు పాలన మాకొద్దు అంటూ మొట్టమొదట గలమెత్తిన ఏకైక పత్రిక ధీరుడు స్వయబుల్లాఖాన్ రజాకారులకు వ్యతిరేకంగా తన ఇమ్రోస్ అనే పత్రిక ద్వారా వ్యతిరేక కథనాలు రాసినందుకు అత్యంత కిరాహితకంగా హైదరాబాద్ మహానగరంలో హింస పెట్టి చంపడం జరిగింది ఇలాంటి ఎంతోమంది నాయకులు తమ ప్రాణాలకు తెగించి తెలంగాణ వాదాన్ని వినిపించింది నారు కాబట్టే ఈరోజు తెలంగాణ ఇంత పటిష్టంగా హైదరాబాద్ మహానగరంతో దివ్య ప్రమాణంగా వెలుగొందుతున్నది అలాంటి త్యాగధనుల మూలంగా హైదరాబాద్ మహానగరానికి విమోచన కలిగింది దానిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు విమోచన దినోత్సవ కార్యక్రమాలు సెప్టెంబర్ 17న ఆనాటి నుండి ఈనాటి వరకు జరుపుకోవడం జరుగుతుంది కొంతమంది మిడిమిడి జ్ఞానంతో సెప్టెంబర్ 17 అంటే ఏదో పార్టీలకు ఖచ్చితంగా జరుపుతున్నారు అనే ఆలోచనలో ఉన్నారు తప్ప నిజమైన భావన



తెలుసుకోలేక తప్పుడు తప్పుడుగా మాట్లాడుతున్నారని శ్రీధర్ రెడ్డి గారు అన్నారు ఎందరో త్యాగధనుల ఫలితంతో ఏర్పడిన తెలంగాణ హైదరాబాద్ అది విలీనమైనది కాదని హైదరాబాద్ ప్రజలకు విమోచన కలిగింది కనుకనే దానిని తెలంగాణ విమోచన దినోత్సవం గా జరుపుకు ఒటున్నామని అన్నారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెలపల్లి నరేంద్రరావు జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ జిల్లా యువమోర్చా అధ్యక్షులు అనంత ఉపేందర్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పార్వతి సుధాకర్ కూసుమంచి మండల అధ్యక్షులు పుణ్యవతి జిల్లా నాయకులు ఎల్లారపు హత్య నాయక్ అంకతి పాపారావు చంద్రశేఖర్ మల్లారెడ్డి మండే కృష్ణారావు మండల నాయకులు నల్లగట్టు శ్రీనివాస్ సందీప్ మహేష్ ఆంజనేయులు బిక్షం వీరభద్రం పాల్గొన్నారు

# గురుకులంలో పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించండి

**-విద్యార్థులకు అందించే నాణ్యమైన భోజనం ను అందించాలి**

**-ఎంపీడీఓ.యం.యర్రయ్య**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

గురుకులంలో పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదులను,డైనింగ్ హాలు, స్టోర్ రూమ్ ను పరిశీలించారు.విద్యార్థుల వద్ద కు వెళ్లి వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని క్షేత్ర స్థాయిలో తెలుసుకున్నారు. శానిటేషన్ ఇంకా చేయాల్సి ఉందని ఆదేశించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గురుకులంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన విద్యతోపాటు...నాణ్యమైన భోజనమును అందించాలని అన్నారు. మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఇంట్లో ఉండే భావనను గురుకులం కల్పించాలని పేర్కొన్నారు. గురుకులంలో శానిటేషన్ను పూర్తిస్థాయిలో చేయించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి.బి. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట బద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

**-మా ప్రాంత నిధులు నియామకాలు రిజర్వేషన్ లు ఆదివాసీలకే చెందాలి**

**-28న లో భద్రాచలం బహిరంగ సభ**

**- తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ)చైర్మన్ చుంచ రామకృష్ణ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి మా నిధులు నియామకాలు రిజర్వేషన్లు మాకే కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని బల్లేపల్లిలో రాష్ట్ర ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ చుంచ. రామకృష్ణ మాట్లాడుతూ 1976సంవత్సరంలో లంబాడీలను ఎస్ టీ జాబితాలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ స్వలాభం కోసం అక్రమంగా చేర్చి ఆదివాసీలను అన్యాయానికి గురిచేసిందని అన్నారు1975 నుంచి 1977వరకు దేశంలో ఎమర్జెన్సీ ఉన్న కాలంలో దేశ వ్యాప్తంగా చట్టసభలు పని చేయని కాలంలో లంబాడీలకు చట్టబద్ధత ఎలా వచ్చిందని దుయ్యబట్టారు. స్వతంత్ర్యానికి పూర్వం 1935 సంవత్సరంలో సైమన్ కమిషన్ 1965 సం"లో లోకూర్ కమిటీ ఇచ్చిన నివేదికల ఆధారంగా ఎస్ టీ లను గుర్తించాలన్నా,తొలిగించాలన్నా, రాష్ట్రపతి గెజిట్ తో కమిషన్ ఏర్పాటు చేసి తద్వారా నోటిఫికేషన్ జారీ చేసి రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ప్రకారంగా అసెంబ్లీలో తీర్మానం చేసి దేశ పార్లమెంట్ లో తీర్మానం అనంతరం రాష్ట్ర పతి ఆమోద ముద్రతో ఎస్ టీ తెగలలో గుర్తించటం జరుగుతుందని అన్నారు. కానీ ఎటువంటి, ఏలాంటి ఆధారాలు లేకుండా 1976లో కలిపినటువంటి లంబాడీలు ఆదివాసీల రాజకీయ, విద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశాల్ని కొల్లగొడితే చూస్తూ ఉరుకోలేమని ఆవేదనను వ్యక్తం చేశారు.1976కంటే ముందు బీసీ(ఏ)కులాల జాబితాలో ఉన్నటువంటి లంబాడీలు 149 జీ ఓ ప్రకారం విద్య పరమైన అవకాశాలకొరకు ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ లుగా గుర్తిస్తే ఈసుంట రమ్మంటే ఇల్లంతా నాదే అనే చందంగా లంబాడీలు విద్యతో పాటు రాజకీయ ,విద్య,ఉద్యోగ,ఉపాధి,అవకాశాలే కాకుండా ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలను కొల్లకొడుతున్నారని అన్నారు.1961లో 96174 మంది ఉన్న లంబాడీల జనాభా నేటికీ 40 లక్షలకు ఎలా ఎగబాకారని ఎద్దేవా చేశారు.విద్య అవకాశాలను అందిపుచ్చుకోడానికి వివిధ రాష్ట్రాలలో హిమాచల్ ప్రదేశ్ కర్ణాటక రాష్ట్రలలో ఎస్ సి లుగా చత్తీస్ ఘడ్ డామన్ డయ్యు, హర్యానా,మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఉత్తర కండ్ రాష్ట్రలలో ఓబీసీ లుగా ఉన్నటువంటి జాతులు(లంబాడీలు) తెలంగాణ ప్రాంతానికి వలసలు వచ్చి తప్పుడు లెక్కలతో రాజకీయ లాబీయింగ్ చేసుకుంటూ తెలంగాణా ప్రాంతంలో ఆది నుండి ఉన్నటువంటి ఆదివాసీల హక్కులను రిజర్వేషన్ లను ఉద్యోగాలను కొల్లకొడుతున్నారని అన్నారు.1977సంవత్సరంలో లంబాడీలను ఎస్ టీ తెగలుగా నోటిఫైడ్ చేయలేదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ముఖ్యకార్యదర్శి గా పని చేస్తున్న దివంగత ఎస్ ఆర్ శంకరన్ తెలంగాణ ప్రాంత 10 జిల్లాల కలెక్టర్ లకు లంబాడీలకు ఎస్ టీ సర్టిఫికెట్ ఇవ్వకూడదని సర్క్యులర్ జరిచేశారని ఆధారాలతో సహ సుప్రీంకోర్టు కు అందించామని అన్నారు.లంబాడీల వలన రాష్ట్రంలో ఆదివాసీలు 50 సంవత్సరాలుగా విద్య,ఉద్యోగ,రిజర్వేషన్, ఉపాధి,రాజకీయ రంగాలలో దగాపడ్డది చాలని,తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆదివాసీ ప్రజా ప్రతినిధులు ఆదివాసీ కుల సంఘ నాయకులు మహిళలు విద్యార్థులు ఉద్యోగులు కార్మికులు కర్షకులు మలిదశ లంబాడీల తొలగింపు ఉద్యమానికి సిద్ధం కావాలని, జాతి మనుగడకు బాసటలుగా నిలువలని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గ్రామ గ్రామాన జేఏసీ లు ఏర్పాటు చేసుకొని రాస్తా రోకోలు ధర్నాలు వంట వార్పు ఆదివాసీ మార్చులు,ఉద్యోగులు పెన్ డౌన్ లాంటి నిరసన కార్యక్రమాలతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ముందుకు నడిపించాలని ఈ న్యాయమైన పోరాటంలో తుపాకీ తూటాలకు వేనకడ వ, ఈనెల సెప్టెంబర్ 28న జరుగు చలో భద్రాచలం భారీ ర్యాలీ బహిరంగ సభకు ఆదివాసీ ప్రజలు స్వతంత్రంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆదివాసీ అడ్వాజర్ కమిటీ నాయకులు మేట్ల.పాపయ్య దొర, కల్తీ.వీరమల్లు.కొముర0.ప్రసాద్ రావు,ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు ముర్ల. రమేష్ రెడ్డి,జగ్గ. పుల్లయ్య,దబ్బకట్ల.సుమన్,ముర్రం.వీరభద్రం,

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

**-జిల్లావ్యాప్తంగా 500 మంది రక్తదానం**

**-రక్తదానం చేసినవారు ప్రాణదాతలుగా నిలుస్తారు**

**- బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలో మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన రక్తదాన శిబిరాల్లో 500 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు .బుధవారం నగరంలోని టీఎన్‌జీవోస్ ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరానికి దాదాపు 225 మంది నుంచి వైద్య సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు,బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు,బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రక్తదానం చేసిన వారంతా ప్రాణదాతలుగా నిలుస్తారని కొనియాడారు. ప్రమాదాలు, ప్రసవ సమయాల్లో రక్తం అవసరమైన వారికి దాతలు ఇచ్చిన రక్తం ప్రాణాలను కాపాడుతుందని ఆయన అన్నారు.ప్రధాని మోదీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న 'సేవా సంకల్ప్ వాక్'లో భాగంగానే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. బీజేపీ కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తాన్ని ఇవ్వడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా 1950 సెప్టెంబర్ 17న సాధారణ కుటుంబంలో పుట్టిన మోదీ, కష్టపడి ఎదిగి దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. ఎనిమిదేళ్ల వయసు నుంచే ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని, అనంతరం బీజేపీలో అంచెలంచెలుగా ఎదిగి దేశానికి ప్రధాని అయ్యారని వివరించారు.ఈ శిబిరంలో ముందుగా నెల్లూరి కోటేశ్వరరావు రక్తదానం చేయగా, అటు తరువాత నాయకులు కార్యకర్తల నుంచి నోవా కేర్ బ్లడ్



సెంటర్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్, మందడపు సుబ్బారావు , దుద్దుకూరి వెంకటేశ్వర్లు , గోంగూర వెంకటేశ్వర్లు , శీలం పాపారావు, గుత్తా వెంకటేశ్వర్లు, నకరికంటి వీరభద్రం, సుదర్శన్ మిశ్రా, జ్వాలా నరసింహారావు, పమ్మి అనిత,అల్లిక అంజయ్య, మంద సరస్వతి, యార్లగడ్డ రాఘవరావు , దుద్దుకూరి కార్తీక్ , నల్లమస శ్రీనివాస్, వీరవిల్లి రాజేష్ , రజనీ రెడ్డి, శ్రీరామనేని మనీ, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, దార్ల మల్లీశ్వరి , గడిల నరేష్, ధనియాకుల వెంకట నారాయణ గుప్తా, వంశీ వాకదాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
విమోచనమో, విలీనమో, సమైక్య దినమో కానీ కాదు. ముమ్మాటికి విద్రోహ దినమేసిపిఐ ఎంఎల్ మాస్ లైన్..మంగళవారం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో జరిగిన సెప్టెంబర్ 17 తెలంగాణ సాయుధ పోరాటానికి జరిగిన విద్రోహ దినం సందర్భంగా సభ జరిగింది ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కోలేటి నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ వి రాకేష్ లు పాల్గొని మాట్లాడుతూచరిత్రను నిర్మించలేని ఆర్.ఎస్.ఎస్, బిజేపీ పార్టీలు చరిత్రను వక్రీకరించడం అవివేకం. నిజాం నావాబు, రజాకార్ల అరాచకాలకు, పల్లెల్లో దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారి, జాగీర్దార్ లు సాగించిన క్రూరత్వాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో భూమికోసం, భూక్తి కోసం, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం మహత్తర తెలంగాణ గేరిల్లా సాయుద రైతాంగ పోరాటం విరోచితంగా జరిగింది. ఈ పోరాటంలో నాలుగు వేల మంది వీరులు అమరులయ్యారు. పది లక్షల ఎకరాల భూములను ప్రజలు స్వాధీనం చేసుకొని నిరుపేదలు పంచుకున్నారు. మూడు వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను నిర్మించుకున్నారు. తెలంగాణ ప్రజలను నిజాం నవాబు, రాజాకార్లు సగ భాగం దోపిడీ చేస్తే,హిందువుల పేరుతో కొనసాగిన దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారిల దోపిడీ, అరాచకాలు సగ బాగానికి పైగా చేశారు. కానీ బీజేపీ, ఆర్.ఆర్.ఎస్ ఈ పోరాటాన్ని హిందూ, ముస్లిం ల మధ్య జరిగిన పోరాటంగా చరిత్రకు మసి పూసి మారేడు కాయగా వక్రీకరిస్తూ యువత మేధళ్ళలో విష బీజాలు నాటుతున్నారని వారు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని మతోన్మాద శక్తులు చేసే విష ప్రచారాన్ని యువత, తెలంగాణ సమాజం తిప్పికొట్టాలని వారు అన్నారు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో తెలంగాణ ప్రజలు సాగించిన సాయుధ తిరుగుబాటుతో నిజాం నవాబు, ఖాసీం రిజ్వి సైన్యంతో పాటు గ్రామాల్లోని దొరలు, భూస్వాములు, పటేల్లు పలాయానం చిత్తగించారు. ప్రజల పోరాటానికి తట్టుకోలేని నిజాం నవాబు భారత ప్రధాని నెహ్రూ, పటేల్ లను ఆశ్రయించి లోపాయికారి ఒప్పందం కూదుర్చుకొని లొంగిపోయాడు. 1948 సెప్టెంబర్ 17 న పోలీస్ చర్య ఆపరేషన్ పోలో పేరుతో తెలంగాణ పై దండేత్తి వేలాది మంది కమ్యూనిస్టులను, ప్రజలను ఊచకొతతో రక్తపుటేరులు పారించారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను హరించారు. వేలాది మందిని అత్యంత కృరంగా హాత్య చేసిన చీకటి రోజు విలీనము కాదు సమైక్యం విమోచన ఎట్లవుతుంది. అది



తెలంగాణ ప్రజలకు ముమ్మాటికీ విద్రోహమే అవుతుంది. సెప్టెంబర్ 17 చర్యతో తిరిగి నిజాం నవాబును సత్కరించి, వేల కోట్ల నజారణతో ప్రభుత్వ బాధ్యతల్లో కూర్చోబెట్టారు. పట్టణాలకు పారిపోయిన దొరలు తిరిగి గ్రామాలకు వచ్చి ప్రజల భూములను బలవంతంగా లాక్కొని చాలామని మవుతున్నారు. అనేక అసమానతలు నేటికీ రాజ్యమేలుతున్నాయి. సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు జరిగింది ముమ్మాటికీ విద్రోహమే వారన్నారు.రాష్ట్రంలో రైతాంగం యూరియా లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు సరిపడా యూరియా సప్లై చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు గుగులోతు తేజ కేలోతు లక్ష్మణ్ ధరావత్ లక్ష్మణ్ చల్ల రాజు పులకని సత్తిరెడ్డి దేవుళ్ళ విశ్వనాథ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమసంబంధం కోసమే సుఫారీ పేరుతో జైలుకు...?

**- విలేకరుల సమావేశంలో న్యాయం చేయాలని వేడుకున్న మాజీ సర్పంచ్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
వివాహేతర సంబంధం కోసమే అడ్డు తొలగించుకునేందుకు సుఫారీ సృష్టించి అక్రమ కేసు పెట్టించి జైలుకు పంపారని ముదిగొండ మండలం సువర్ణపురానికి చెందిన తోట మౌనిక ఆరోపించింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట మౌనిక తన తండ్రితో కలిసి మాట్లాడుతూ.. ముదిగొండ మండలం సువర్ణ పురం గ్రామానికి చెందిన తోట ధర్మారావుతో 15 సంవత్సరముల క్రితం వివాహం జరిగి ఇద్దరు కుమారులని తెలిపింది. మొదటి నుండి తన భర్త అనుమానం వ్యక్తం చేసేవాడని ఎవరితో మాట్లాడినా అక్రమ




సంబంధం అంటగట్టేవాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఇంటి చుట్టూ కూడా సీసీ కెమెరాలను ఏర్పాటుచేశాడని పేర్కొంది. అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తనను వేధిస్తున్నాడని ఆరోపించింది. తనను అడ్డు తొలగించుకునేందుకు వేరే వ్యక్తితో అక్రమ సంబంధం సృష్టించి సుపారి మర్డర్ ప్లాన్ చేసుకొని, ఇటు మా తల్లిగారి ఊరు, అటు అత్తగారు ఊరు కాకుండా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎంక్వైరీ పేరుతో పిలిపించి తనకు తెలియకుండానే జైలుకు పంపారని ఆరోపించింది. జైలు నుండి వచ్చిన తర్వాత ఇంటికి, తన ఫోనుకు ఉన్న సీసీటీవీ అనుసంధానం వలన వారి అక్రమ సంబంధం బయటపడిందని తెలిపింది. ఇట్టి విషయమై ముదిగొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని తెలిపింది తనతో వివాహం జరిగి వేరే మహిళలతో అక్రమ సంబంధం, తన పెద్ద కుమారుడిని చూడనీయకుండా వేదనకు గురి చేస్తున్నాడని ఆరోపించింది. తనకు జరిగిన అన్యాయాన్ని పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని వేడుకుంది.

# ప్రభుత్వ కళాశాలలో ఘనంగా విమోచన దినోత్సవం

**- విద్యార్థులకు వ్యాసరచన పోటీలు - హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం తెలంగాణ విమోచన దినం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వహించారు.



కూసుమంచి మండలం నుండి హెల్పింగ్ హ్యాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ బాధ్యులు ఉదయ్ కిరణ్, సాయికుమార్, వంశీ, ప్రదీప్, రాజేష్, సాయి కుమార్, రవీందర్, నాగరాజు, వినోద్ లు కూసుమంచి కళాశాల విద్యార్థుల ప్రతిభను, సృజనాత్మకతను పెంపొందించేందుకు, తెలంగాణ చరిత్ర మూలాలను విద్యార్థులకు తెలియచేసే%శీ%దుకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ప్రథమస్థానం సాధించిన పీ.భార్గవికి (ఎంపీసీ ద్వితీయ సంవత్సరం) మొదటి బహుమతిగా రూ.1000/- నగదు బహుమతి, ప్రశంసాపత్రం, ద్వితీయ స్థానం సాధించిన బీ.ప్రియాంకకి (ఎంపీసీ మొదటి సంవత్సరం) రూ.750/- నగదు బహుమతి, ప్రశంసాపత్రం, తృతీయ స్థానం సాధించిన ఏ యామినికి (బైపీసీ మొదటి సంవత్సరం) రూ.500/- నగదు బహుమతి, ప్రశంసాపత్రం, పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ పెన్నులను కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు చేతుల మీదగా అందచేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు మాట్లాడుతూ స్వలాభం లేకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహించినందుకు స్వచ్ఛంద సంస్థ యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం పట్ల ఆసుపత్రులు అంకితభావంతో పని చేయాలి....

**-డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు**
**-ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమ నిబంధనలు పాటించాలి**
**-వారం రోజుల పాటు జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులను వైద్య అధికారులు తనిఖీ చేయాలి**
**-ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్య సేవలు పట్ల సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం.**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రజారోగ్యం పట్ల ఆసుపత్రులు అంకిత భావంతో పని చేయాలని డిప్యూటీ సిఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్కమల్లు బుధవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, వైద్య అధికారులతో కలిసి వైద్య ఆరోగ్యశాఖపై సమీక్షించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ, 627 ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలకు అంకితభావంతో మంచి సేవలు అందించాలని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఎన్ని అవాంతరాలొచ్చినా ప్రజలకు ఇబ్బంది కావొద్దన్న ఆశయంతో చాలా ఆసుపత్రు లను ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ పరిధిలో చేర్చుకొని జిల్లా స్థాయిలో కో-ఆర్డినేటర్ ల ద్వారా



మానిటరింగ్ చేస్తూ కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించిందని అన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఇన్స్టిట్యూట్లు, ఆసుపత్రులు ఆధునిక సౌకర్యాలతో పాటు క్లినికల్ ఎస్టాబ్లీష్మెంట్ చట్టం ప్రకారం నియమ నిబంధనలు తప్పక పాటించాలని అన్నారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి పోల్యూషన్ బోర్డ్ సర్టిఫికెట్, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ లో నాణ్యతలు పాటించాలని, పేషంట్ కు, పేషంట్ తో పాటు వచ్చేవారికి ఆసుపత్రు లలో కనీస సౌకర్యాలు తప్పక కల్పించాలని, వైద్య సేవలకు, సర్జరీలకు తీసుకునే చార్జెస్ ను రాక్ రేట్స్ చార్ట్ ప్రజలకు కనపడే విధంగా అందుబాటులో ఉంచాలని అన్నారు.వైద్యశాఖ అధికారులు మరో వారం రోజుల పాటు కనీస అవసరాలు, ట్రీట్మెంట్ ప్రోటోకాల్ పద్ధతి, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమ, నిబంధనలు ప్రైవేట్ ఆసుపత్రులు పాటిస్తున్నారా లేదా అని తనిఖీలు చేయాలని, ప్రజలకు సరైన వైద్యం అందించని, కనీస వసతులు లేని ఆసుపత్రులను, ప్రజల నుండి ఆరోపణలు వచ్చిన ఆసుపత్రులను గుర్తించి రూల్స్ కు విరుద్ధంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవాలని, వైద్య అధికారులు అప్రమత్తంగా వుండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బి.కళావతి బాయి, గవర్నమెంట్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.నరేందర్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా.చందు నాయక్, ఆరోగ్యశ్రీ జిల్లా మానేజర్ శ్రీనివాస్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని జన్మదిన వేడుక

**-దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ప్రజల సంతోషం**
**-బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ప్రజల సంతోషం సంతోషంగా ఉన్నారని బిజెపి మండల అధ్యక్షుడు పాగతి సుధాకర్ పేర్కొన్నారు.మండల కేంద్రంలో పొట్టి శ్రీరాములు సెంటర్లో బిజెపి మండల కమిటీ అధ్యక్షుడు పాగర్తి ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన కార్యక్రమాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు భూవనాసి దుర్గారావు,మన్నె కృష్ణారావు చేతులమీదుగా అన్న ప్రసాదం కార్యక్రమం ప్రారంభించారు. సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ పాలనపట్ల దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. దేశవ్యాప్తంగా ఆయన జన్మదిన వేడుకలు జరపటం సంతోషంగా ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు మోడీ పాలనకు



నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గేల్లా చక్రపాణి, షేక్ షర్ఫుద్దీన్,మల్లె గోవిందరావు,బాజా రామకృష్ణ,మండల నాయకులుసూరేపల్లి జ్ఞాన రత్నం,సయుద్ మోహినిద్దీన్, కంగదరబోయిన వెంకటరమణ,పిట్టల సూరిబాబు,కొండ హర్షవర్ధన్,ఖందరబోయిన గోపి,గెల్లా నాగసాయి, కళ్యాణ్ నాగేశ్వరరావు,తేజవత్తు నాగరాజు, వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

---

# వీర తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే...

**-17న జరిగే వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి...**
**-పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్ అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో పార్టీ నాయకులు భూక్య నాగేశ్వరరావు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ...సెప్టెంబర్ 17న ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ వార్షికోత్సవ సభకు సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు.భూమి-భుక్తి-విముక్తి కోసం సాగిన మహత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని గుర్తు చేశారు.నేడు మతోన్మాద శక్తులు సాయుధ పోరాటాన్ని మతతత్వ పోరాటంగా చిత్రీకరించేందుకు సోషల్ మీడియాలోని పలు మాధ్యమాల ద్వారా ప్రజలని తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు.గ్రామాల్లో తమ తాతలు,తండ్రులు పాల్గొన్న పోరాటాన్ని నేటి యువతరానికి తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.17న జరిగే సభకు మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున శ్రేణులు ద్విచక్ర



వాహనాలతో వరంగల్ క్రాస్ రోడ్ లోని తమ్మినేని సుబ్బయ్య భవనం నుంచి సాయంత్రం నాలుగు గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ సభకు మండలంలోని సీపీఎం శ్రేణులు,వామపక్షవాదులు, అభ్యుదయవాదులు,లౌకిక శక్తులు హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా నాయకులు నంద్ర ప్రసాద్,నాయకులు వడ్లమూడి నాగేశ్వరరావు, నందిగామ కృష్ణ,ప్రతాపనేని వెంకటేశ్వర్లు, వరగాని మోహన్ రావు,పాపిట్ల సత్యనారాయణ,ఏటుకూరి ప్రసాదరావు, జక్కంపూడి కృష్ణ,కారుమంచి గురవయ్య,చావా నాగేశ్వరరావు,కొండం కరుణాకర్,పొన్నెకంటి అనిష్,పగిడిపల్లి వెంకట్రావు,ఉపేందర్,పల్లె శ్రీనివాసరావు,దొడ్డ వెంకటప్పయ్య,వరగాని వెంకటేశ్వర్లు,పొన్నం భాస్కం రావు,గుద్దటి నాగయ్య,మునగాల లాల్ బాబు,దగ్గుపాటి వైకుంఠం, కస్తాల ఆంటోనీ,వేల్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులుగా జాలేశ్రీను యాదవ్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



నేషనల్ హ్యూమన్ రైట్ ప్రొటెక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (%ూ=ూ%) గా జాలే శ్రీను యాదవ్ నియామకం ఎన్ హెచ్ ఆర్ పి సి అధ్యక్షురాలు లక్ష్మీ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న జాలే శ్రీను యాదవ్ ఈ సందర్భంగా జాలే శ్రీను యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా సలహాలు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా అందిస్తానని ఆయన పేర్కొన్నారు సమాజంలో జరిగే ఏ విధమైన అసమానతలు అవకతవకలు అసాంఘిక కార్యకలాపాలపై ప్రశ్నిస్తూ మీ హక్కుల కోసం అలాగే ప్రజల హక్కుల కోసం సమాజంలో సేవ చేస్తూ ప్రజల సంక్షేమం రక్షణ కోసం కృషి చేసే బాధ్యత తనపై ఉందని ఆయన పేర్కొన్నారు తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్రం పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా నియమించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు

# వివిధ గ్రామాల్లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని వివిధ గ్రామాలలో ప్రజాపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. తహశీల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ యం.యర్రయ్య ఆయా కార్యాల యాలలో జెండా ను ఎగురవేశారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు, పంచాయతీ కార్యాలయాలలో కార్యదర్శులు కార్యక్రమం ను నిర్వహించారు. పైనంపల్లి సోసైటీలో చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు, నాచేపల్లి సొసైటీ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ లు జెండాలను ఎగురవేశారు.సుర్దేపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడియాల శ్రీనివాసరావు,గరిడేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు...ఆయా కార్యాలయాలలో అధికారులు జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడియాల శ్రీనివాస్ రావు,గరిడేపల్లి రామారావు,వివిధ ప్రభుత్వ కార్యాలయంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తెలంగాణ విమోచన దినోత్సవం లో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఎర్రుపాలెం లో నిర్వహించారు. సర్దార్ జమలాపురం కేశవరావు, మాడపాటి రామచంద్ర రావు స్మారక స్తూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించి విగ్రహాలకి పూలమాల వేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో వారి కృషిని రాష్ట్ర మాజి కిసాన్ అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో మండల భాజపా అధ్యక్షులు కె. కృష్ణారావు, భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి గల్లా సత్యనారాయణ, ఏలూరు నాగేశ్వరరావు,గడ్డం శ్రీహరి చౌదరి, నూతక్కి నరసింహారావు, ఏ.సురేష్,కత్తి రవి, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, గరికపాటి పురుషోత్తం, అచ్చా రావు, కాలసాని రాంబాబు, మల్లికార్జునరావు, సుబ్బారావు, పిచ్చయ్య, గోపిరాజు, కృష్ణ కాంత్, తదితరులు పాల్గొన్నారు.

# భరోసా లేని జీపీ కార్మికుల బతుకులు

-దుర్మార్గంగా వ్యవహరిస్తున్న పాలకులు
-గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి
-జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శాగంటి వెంకన్న

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 17) మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల బ్రతుకులు ప్రభుత్వ భరోసా కు నోచుకోవటం లేదని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా మహాసభ బుధవారం కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ ప్రాణాలు పణంగా పెట్టి పంచాయతీ కార్మికులు ప్రజలకు ఆరోగ్య రక్షకులుగా పని చేస్తున్నారన్నారు. 1981 నుండి పంచాయతీ కార్మికులుగా పని చేస్తున్నా నేటికి పర్మినెంట్ కాని పరిస్థితి ఉందన్నారు. జీపీ వర్కర్లను కనీసం కార్మికులుగా గుర్తించటం లేదని, ఈఎస్ఐ, పీఎఫ్, భీమా వంటి సౌకర్యాలు కల్పించకుండా పని చేయిస్తున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేతనాలు పెంచినట్లు పెంచి మల్టీపర్పస్ విధానాన్ని తీసుకవచ్చి వెట్టిచాకిరికి మార్గం చూపిందన్నారు. ఎంపీడబ్ల్యూ విధానంలో సమయపాలన లేక సరైన, సకాలంలో వేతనాలు లేక కుటుంబాలు అవస్థలు పడుతున్నారనితెలిపారు. రాష్ట్రంలోని 92 వేల మంది పంచాయతీ వర్కర్లకు గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు ప్రతి నెల పస్ట్ తేదిన ఇస్తానని జనవరి-2024 మాట ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి దానిని అమలు చేయటం లేదన్నారు. కార్మికుల సమస్యలపై మంత్రులకు విన్నవిస్తే సానుకూలంగా స్పందించటమే తప్ప అమలుకు చొరవ చూపటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్హత ఉన్న వర్కర్లకు పదోన్నతి, కనీస వేతనం రూ. 26 వేలు, ఉద్యోగ భద్రత, ఎంపీడబ్ల్యూ విధానం రద్దు వంటి సమస్యలపై ఐక్య పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని కోరారు. మహాసభలలో కార్మికుల సమస్యలపై పోరాట కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా కారేపల్లిలో జీపీ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్, బండ్ల అప్పిరెడ్డి, జిల్లా అధ్యక్షకార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కే.నాగరాజు, పెరుమళ్ల మోహన్ రావు, నాయకులు కే.నరేంద్ర, బషీరుద్దీన్, ఎస్కె. హుస్సెన్, ఎస్.నాగేశ్వరరావు, కొండబోయిన నాగేశ్వరరావు,వజ్జా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త వహించాలి...

చింతకాని సూర్య మేజర్ న్యూస్:



నాగలపంచ ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ చింతకాని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతకాని పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ ఐ సువర్ణ బాబు హాజరై ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాటులకు డ్రగ్స్ గుట్కా గంజాయి వంటి మత్తు పదార్థాలకు లోనవ్వకుండా ఉజ్వల భవిష్యత్తు నిర్మించాలని అన్నారు.చింతకాని పి.హెచ్.సి డాక్టర్ వేణుమాధవ్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు తల్లిదండ్రులు గురువులు మాటలు పాటిస్తూ ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ జి మల్లయ్య కళాశాల అధ్యాపకులు వరప్రసాద్ . అయుబు కృష్ణార్జున వెంకటరెడ్డి విజయ్ రాంబాబు నాగేశ్వరరావు ఐలేశ్వర్ శ్రీనివాసరావు వీరాంజనేయులు ఉష వేణుగోపాల్ పాల్గొన్నారు

# ప్రధాని మోడీ పుట్టిన రోజు సందర్భంగా ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:-



వైరా నియోజకవర్గ కేంద్రంలో వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్య విధాన పరిషత్ ప్రభుత్వఏరియా హాస్పిటల్ ను పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబ కార్యక్రమాన్ని మహిళలు వినియో గించు కోవాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఎన్నో మెరుగైన సేవలు అందిస్తుందని తెలిపారు వైరా నియోజకవర్గంలో ప్రజలకు అనుకూ లంగా ఉండేందుకు నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు కొద్దిరోజుల్లోనే భవనాన్ని పూర్తి చేస్తామని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని వైద్యులు ప్రజలందరికీ అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్ శీలం వెంకట నర్సిరెడ్డి వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సీనియర్ వైద్యులు బాలు నాయక్ ప్రముఖ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# జండా ఎగరవేసిన కృష్ణ

సూర్య ప్రతినిధి ఖమ్మం



తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం లో బుధవారం ఏర్పాటు చేసిన పార్టీ జెండా ను పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎం. ఎల్. ఏ సండ్ర వెంకటవీరయ్య తో కలిసి పాల్గొని ఎగుర వేసిన పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ

# సీపీఎం నాయకురాలు రాజమ్మ మృతి

-తమ్మినేని తో పాటు పలువురు నివాళులు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మండల కేంద్రం కు చెందిన సీపీఎం నాయకురాలు...ఐద్వా ప్రతినిధి గోళ్ల రాజమ్మ (68) బుధవారం మృతి చెందింది. ఇటీవల అనారోగ్యంతో భాధపడు తున్నారు. ఆమెకు భర్త, కుమారు డు, కుమార్తె ఉన్నారు.ఆమె మృతదేహం ను పలువురు సందర్శించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు.ఇటు పార్టీ, ఐద్వా అభివృద్ధి కోసం పని చేశారని పేర్కొన్నారు. మృతదేహం ను సందర్శించిన వారిలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం,జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి బండి రమేష్, మండల కార్యదర్శి కె.వి.రెడ్డి.సిరికొండ ఉమామహేశ్వరీ.వివిధ పార్టీల నాయకులు రాయపూడి నవీన్, దగ్గుల అంజిరెడ్డి, కొత్త.రమేష్, గూడవల్లి రాంబ్రహ్మం, కడియాల నరేష్, కూచిపూడి శ్రీదేవి, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు అత్తులూరి హనుమంతరావు, పెంటమళ్ళ కోటయ్య, గంజికుంట్ల వెంకన్న, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గేటురేలకాయలపల్లి పోడు భూమిలో పత్తి ధ్వంసం



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 17)మండలంలో గేటురేలకాయలపల్లి సమీపంలో ధర్మసోత్ సూర్యంకు చెందిన పోడు భూమిలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పత్తి పంటను ధ్వంసం చేశారు. ధర్మసోత్ సూర్యం పోడు భూమి రెండు ఎకరాలలో పత్తిపంటను సాగు చేశాడు. పత్తి పంట పూతకాతకు వచ్చింది. ఈక్రమంలో సూర్యం బుధవారం పోడు భూమి వెళ్ళి చూడగా పత్తి చేను పీకివేసి ఉండటంతో రైతు అందోళన చెందాడు. పంటకు రూ. వేలాది పెట్టుబడి పెట్టి కాతకు వస్తున్న దశలో పత్తిని పీకివేయటంతో రైతుకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ధ్వంసం అయిన పంట చేనును గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌బాబు, దారావత్ రవిలు సందర్శించారు. పోడు భూమికి హక్కుపత్రం లేక పోవటం, పంట చేలో బూట్లు అచ్చులు ఉండటం తో ఫారెస్టు అధికారులు ధ్వంసం చేసి ఉంటారనే అనుమానంతో కారేపల్లి, ఇల్లందు ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వగా తాము ఆప్రాంతానికి రాలేదని వారు తెల్పారు. పత్తిపంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# పేదవాడి ఇంటికి అతిథిగా పెద్ద సారు.....

-కార్యకర్త ఇంట్లో కాఫీ తాగిన ఉప ముఖ్యమంత్రి
-సంక్షేమ పథకాలపై ఆరా తీసిన ఉపముఖ్యమంత్రి



చింతకాని సూర్య మేజర్ న్యూస్:

మండలం పరిధిలో నాగిలికొండ గ్రామంలో పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు ఇంట్లో కాఫీ తాగిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,ఈ సందర్భంగా కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు.సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేశారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అద్భుతంగా జరుగుతున్నాయని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు, సిలిండర్ 500 రూపాయలకే గ్యాస్ సబ్సిడీ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా మహిళా డైరీ వంటివి నిరుపేదలకు ఒక వరంగా నిలిచాయని ప్రజలందరూ ముక్తకంఠంగా చెప్పారు. సంక్షేమ ఫలాలు చిట్టచివరి వ్యక్తి వరకు అందించడమే ప్రజా ప్రభుత్వం ముఖ్య లక్ష్యం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సకల జనుల శ్రేయస్సు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా మరొక్కసారి పునరుద్ఘాటించారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–



ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17న ఎర్రుపాలెం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మన్నే ఉషా శారద,పోలీస్ స్టేషన్ లో..ఎస్సై రమేష్ కుమార్, ఎంఈఓ ఆఫీస్ లో ఎంఈఓ మురళీకృష్ణ, ప్రాథమిక ప్రభుత్వ హాస్పిటల్లో డాక్టర్ ప్రశాంత్ కుమార్, పాఠశాలలో,కళాశాలలో ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగరవేశారు. వివిధ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో జెండా ఆవిష్కరించి విలీనం దినోత్సవం గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ఐలు రవికుమార్, జగదీష్, సీనియర్ అసిస్టెంట్ అక్బర్, ఆఫీస్ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో రైల్వే కాంట్రాక్టర్ మృతి..

### -నివాళ్లు అర్పించిన మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 17)గుండెపోటుతో రైల్వే సబ్ కాంట్రాక్టర్ కారేపల్లి మండలం భాగ్యనగరతండాకు చెందిన గుగులోత్ వెంకట్రావు(52) మంగళ వారం రాత్రి మృతి చెందాడు. మృత దేహాన్ని బుధవారం వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ సందర్శించి నివాళ్లు అర్పించారు. మృతుడి భార్య, కుమారులు అనిల్, బబ్లూ లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగీలాల్, డైరెక్టర్ బాణోత్ హిరాలాల్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్, ఏఎంసి మాజీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, నాయకులు అజ్మీర వీరన్న, బాణోత్ రాందాస్, భుక్య కిషన్, భూక్య మోతీలాల్, జర్పుల ప్రసాద్, హరిదాస్, వాంకుడోత్ విజయ్, భూక్య రాంకిషోర్ పాల్గొన్నారు.

## పాలడుగు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా రాయల కిరణ్ ఎన్నిక

వైరారూరల్(సూర్య న్యూస్):– సెప్టెంబర్ 17



మండల పరిధిలోని పాలడుగు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా రాయల్ కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గురువారం శీలం వెంకటరెడ్డి ఇంటిదగ్గర మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఇరుపార్థపు భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాయల కిరణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ విధి విధానాలకు లోబడి పనిచేస్తానని,గ్రామంలో అందరినీ కలుపుకుంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోసూరి రామకృష్ణ,పఠాన్ కరీముల్లా, ఆరెపల్లి సీతారాములు,గుండె పోగు జాన్,శీలం వెంకటరెడ్డి,ఒర్సు హనుమంతరావు,పుట్టా మస్తాన్, షేక్ ఇబ్రహీం,షేక్ బాబు,పల్లెపోగు భాను, మోదుగు హుస్సేన్ పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాల ఫలమే స్వరాష్ట్రం..

### – ఏదులాపురం మున్సిపాలిటీలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు: కమిషనర్ అళ్ల శ్రీనివాస్ రెడ్డి.

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:





అమరుల త్యాగాల ఫలితమే స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేరిందని ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ అల్లా శ్రీనివాసరెడ్డి అన్నారు. జాతీయ పతాకావిష్కరణగావించి, గౌరవ వందనం, జాతీయ గీతాలాపన, రాష్ట్రీయ గీతాలాపన చేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు.. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవము జరుపుకు ంటున్న శుభ సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భావం కోసం, అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, తెలంగాణ అమరవీరులకు జోహార్లు ఘటిస్తూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు అని తెలంగాణ ప్రాంతం భారత్ యూనియన్లో విలీనమై నేటికి 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా ఈ రోజు ఇక్కడ హాజరైన ప్రజా ప్రతినిధులు, జిల్లా న్యాయమూర్తులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, ఉద్యమ కారులకు, కళాకారులకు, కార్మిక, కర్షక, విద్యార్థినీ, విద్యార్థులకు, జిల్లా ప్రజలందరికీ"శుభాకాంక్షలు తెలిపారు. .ఈ దేశం మన అందరిది అనే భావన ప్రతీ ఒక్కరిలో ఉండాలని కలలు కన్న మహాత్మాగాంధీ ఆశయం, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్ లాల్ నెహ్రూల నాయకత్వం, ప్రజల సుదీర్ఘ పోరాటంతో స్వతంత్ర భారతదేశం ఏర్పాటయిందని దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో మునిగిపోతే బ్రిటన్ పార్లమెంటు ఆమోదించిన ఇండిపెండెన్స్ యాక్ట్ కారణంగా హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్యాన్నికై ఇంకా పోరాడాల్సి వచ్చిందన్నారు. ఇండియా ఇండిపెండెన్స్ యాక్టు ప్రకారం హైదరాబాద్ సంస్థానం స్వతంత్రంగా ఉంటుందని నిజాం రాజు ప్రకటించారని నిజాం నిరంకుశ పాలనలో భూస్వామ్య, జాగీర్దారీ విధానం, వెట్టిచాకిరి, బలవంతపు పన్నుల వసూళ్లు, రజాకార్ల దాష్టికం, ఆగడాలతో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని దీంతో నిప్పు రవ్వ అడవిని అంటుకున్నట్లు చిన్న చిన్నగా మొదలైన నిజాం వ్యతిరేక పోరాటం తెలంగాణ మొత్తం వ్యాపించిందని రైతులు, మహిళలు, సకల జనులంతా ఏకమై ఆయుధాలు""ధరించి, హైదరాబాదు సంస్థానాన్ని భారత యూనియన్లో విలీనం చేయాలని సాయుధ పోరాటం ఉధృతం చేశారని అన్నారు. హైదరాబాద్ రాష్ట్రంలో ప్రజలపై రజాకార్లు, జమీం దార్ల దాడులు పెరుగుతున్నాయని గ్రహించిన అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ హోంమంత్రి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయాలని నిజాంకు రాయబారం పంపారని తమ సంస్థానాన్ని భారత్ లో విలీనం చేసేందుకు నిజాం అంగీకరించకపోవడంతో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం రంగంలోకి దిగిందని దీనినే ఆపరేషన్ పోలో అని పిలిచారని తెలిపారు. ఓవైపు సాయుధ పోరాటం.. మరోవైపు భారత సైన్యం రంగంలోకి దిగడంతో చేసేదేమిలేక అప్పటి నిజాం భారత యూనియన్లో విలీనానికి అంగీకరించి 17 సెప్టెంబర్, 1948 సాయంత్రం డెక్కన్ రేడియోలో ఇండియన్ యూనియన్లో చేరుతానని నిజాం ప్రకటించారని అదే సమయంలో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, ఆంధ్రప్రదేశ్ పేరుతో తెలుగు రాష్ట్రాలను కలపాలనే రాజకీయ ప్రతిపాదన ఒకటి ప్రారంభమైందని ఇక్కడ జరిగిన భాషోద్యమాలు, రాజకీయ ఉద్యమాలు, ప్రజా ఆకాంక్షమేరకు ఆంధ్రరాష్ట్రం, హైదరాబాదు రాష్ట్రాలను కలిపి ఆంధ్రప్రదేశ్ ను ఏర్పాటు చేసిందని దీంతో 1969 లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ప్రారంభమయ్యిందని తదుపరి ఏర్పాటు చేసిన జోనల్ వ్యవస్థ తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కాంక్షను తీర్చలేదనీ, అన్యాయాలను ఆపలేకపోయాయని ఫలితంగా తెలంగాణ మలిదశ ఉద్యమం ప్రారంభం అయ్యి 2011 నుండి జేఏసీ నాయకత్వంలో తెలంగాణ విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు, తీవ్ర ఉద్యమం చేశారన్నారు. తెలంగాణ ఉద్యోగులు, కార్మికులు తమ ఉద్యోగాలను ఫణంగా పెట్టి 42 రోజుల పాటు సకలజనుల సమ్మె చేశారని దీనితో శ్రీమతి సోనియాగాంధీ తెలంగాణ బిడ్డల త్యాగాలను, పోరాటాలను చూసి చలించిపోయి రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమమం చేస్తూ 2014 జూన్, 2 వ తేదీన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరుల దేనని అమరుత్యాగం వెలకట్టలేని దన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిపిన మహోద్యమంలో అమరులైన తెలంగాణ బిడ్డలందరికీ నివాళులు అర్పిస్తున్నారని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ స్టాఫ్ మరియు సిబ్బంది కార్మికులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# "కాళేశ్వరం లక్ష కోట్ల మోసం పేదల ఇళ్లే నిజమైన అభివృద్ధి" : మంత్రి పొంగులేటి

ఖమ్మం సూర్య బ్యూరో/ నేలకొండపల్లి మేజర్ న్యూస్ :



పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నేలకొండపల్లి మండల పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ముఠాపురం గ్రామంలో రూ.15 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాజేశ్వరపురం గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కొత్తకొత్తూరు గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభించి, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. భైరవునిపల్లి గ్రామంలో రూ.4.5 కోట్లతో బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అదే విధంగా నేలకొండపల్లి మండల కేంద్రంలో రూ.6.5 కోట్లతో ఏర్పాటు చేసిన జంక్షన్ అభివృద్ధి పనులు, సెంట్రల్ లైటింగ్ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ..."ఎప్పటి నుంచో సెంట్రల్ లైటింగ్ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. గతంలో పనులు సగంలో వదిలేశారు. మేము ఆరున్నర కోట్ల రూపాయలు శాంక్షన్ చేయించి పను లు పూర్తి చేశాం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకు సాగు తున్నాం. పేదల సంక్షేమమే మా ధ్యేయం. ఎన్నికల



ముందు ఇచ్చిన మాట ను నిలబెట్టుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 11 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశాం. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు అందించాం" అని తెలిపారు. "వరి వేస్తే ఉరి అన్న దొర పాలనలో రైతు ఇబ్బందులు పడ్డారు. ఇందిరమ్మ ప్రభుత్వం కాలంలో రైతుకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఇచ్చాం. కానీ ఇళ్లు ఇస్తే కమీషన్ రాదనే కేసీఆర్, లక్ష కోట్లతో కాళేశ్వరం మోసం చేశాడు. పేదల ఇళ్లే నిజమైన అభివృద్ధి, ప్రజలే మా బలం" అని పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 18, సెప్టెంబర్ 2025


# స్వస్థ్ నారీ' మెగా వైద్య శిబిరం ప్రారంభం..

-మూకమామిడి ఏకలవ్య పాఠశాల దేశంలో ఆదర్శ పాఠశాలగా నిలవాలి
- విద్య, సౌకర్యాల సమగ్రతతో దేశానికి మోడల్ గా మోకమామిడి ఏకలవ్య పాఠశాల
-గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో రూ 8 కోట్లతో అభివృద్ధి పనుల శంకుస్థాపన
-రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.







ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్థ్ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్" లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆరోగ్య కేంద్రంలోని రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన మహిళలతో కోయ భాషలో మాట్లాడుతూ, ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను వినియోగించుకొని మహిళలు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలకు విద్య అత్యంత ముఖ్యమని, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని వాటిని వినియోగించుకొని అభివృద్ధి సాధించాలన్నారు.మంత్రి ములకలపల్లి మండలం మోకమామిడి ఏకలవ్య పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఘన స్వాగతం పలికిన ఈ సందర్భంగా మంత్రి తరగతి గదులు, సంగీత గది పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. రాష్ట్రవ్యాప్తంగా 23 ఏకలవ్య పాఠశాలలు ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన విద్యాభివృద్ధి కోసం 8 పాఠశాలలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు హెల్త్ కార్డులు అందజేసి ఆరోగ్య వివరాలు నమోదు చేసే విధానాన్ని అమలు చేయడం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచనలో భాగమని పేర్కొన్నారు.విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి రహదారులు కీలకమని, జిల్లాలో రహదారి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మూకమామిడి ప్రాజెక్టు సమయంలో పది ఎకరాలు కేటాయించడం ద్వారా ఈ పాఠశాల ఏర్పాటు సాధ్యమైందని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, క్రీడా సామాగ్రి అందించి వారిని అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.జిల్లా ఖ్యాతి పెంచే విధంగా దేశంలోనే మొట్టమొదటి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపించామని, దీని ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఏకలవ్యుడి ఏకాగ్రత, పట్టుదలను ఆదర్శంగా తీసుకుని ఈ పాఠశాల దేశానికి మోడల్‌గా నిలవాలని పిలుపునిచ్చారు.అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ "నేను సైతం చేయూత " కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు రూ.1.75 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, వాటిలో పాఠశాల భవనాలు, వసతి గృహాలు, ఆవరణ గోడలు, తాగునీటి సదుపాయాలు, రహదారుల మెరుగుదల వంటి పనులు ఉన్నాయని వివరించారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకోసం తరగతి గదులు, లైబ్రరీలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా సామాగ్రి వంటి సౌకర్యాలను విస్తృతంగా కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో మాత్రమే కాకుండా క్రీడలు, సాంకేతిక రంగాల్లోనూ రాణించాలని సూచించారు. గిరిజన విద్యార్థుల అభివృద్ధి, సాధికారత ద్వారా గ్రామాలు, జిల్లా, రాష్ట్రం మొత్తానికి మేలుకలుగుతుందని, ఆ దిశగా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కలిసి ప్రతి చర్యను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, పూర్వంలో విద్యార్థులకు సదుపాయాలు లేకపోయినా ఇప్పుడు ప్రభుత్వం విద్య ప్రమాణాలను పెంచే విధంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల త్యాగాలను దృష్టిలో ఉంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానాలను సాధించాలని సూచించారు. మన జిల్లా భూగర్భ సంపదల కోసం ప్రసిద్ధి చెందిందని, జియోలాజికల్ మ్యూజియం ద్వారా భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగి జిల్లా ఖ్యాతి పెంచాలని పిలుపునిచ్చారు. అలాగే, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని, క్రీడలు, సాంకేతిక రంగాల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. పాఠశాలలు కేవలం చదువుకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులు పట్టుదలతో ముందుకు వస్తే రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.అనంతరం మంత్రి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.తదుపరి దమ్మపేట మండలం గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో రూ.8.60 కోట్ల వ్యయంతో వసతి గృహాలు, తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణాలకు శంకుస్థాపన చేసి, కొత్తగా నిర్మించిన బాలుర వసతి గృహాన్ని ప్రారంభించారు. అద్వంత ఎంటర్‌ప్రైజెస్ సహకారంతో రూ.46 లక్షలతో నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు ఆట మైదానం, క్రీడా సామాగ్రి త్వరగా అందించాలని, నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

- చరిత్రను వక్రీకరిస్తున్న మతతత్వ పార్టీ బిజెపికి తగిన బుద్ధి చెప్పాలి
- సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాసరావు



పినపాక,సూర్య (మేజర్ న్యూస్)-ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పదని సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బానిస సంకెళ్లు తెంచడానికి అమరులైన వారికి ఈ సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్ అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం, నైజాం నిరంకుశ ఆగడాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు విరోచిత పోరాటాలు చేశారన్నారు. సాయుధ రైతాంగ పోరాటం దానికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టులు నాలుగు వేల మంది ప్రాణత్యాగం చేసి 3 వేల గ్రామాలను విముక్తి చేసి 10 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారన్నారు. బీజేపీ లాంటి మతోన్మాద, విచ్ఛిన్నకర పార్టీలు విమోచన, విలీనం అంటూ చరిత్రను వక్రీకరిస్తూ, మతం రంగును పులుముతున్నారని మండిపడ్డారు. మతోన్మాద కుట్రలను తిప్పికొట్టేందుకు యువత సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, సిపిఎం మండల కమిటీ సభ్యులు మడివి రమేష్, మణుగూరు సిపిఎం మండల కార్యదర్శి సాంబశివరావు, కరకగూడెం సిపిఎం మండల కార్యదర్శి కాంతారావు, సిపిఎం నాయకులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మాచినేని పేట తండాలోని ఇంట్లో చోరీ

-ముడున్నర తులాల బంగారం,12వేల విలువచేసే వెండి అపహరణ
-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై బాదావత్ రవి

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండలంలోని మాచినేని పేట తండాలోని ఓ ఇంట్లో చోరీ జరిగింది.జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి వివరాలను వెల్లడించారు.మాచినేని పేట తండాకు చెందిన బీరెల్లి సుధాకర్ అనే వ్యక్తి ఈ నెల 16న సాయంత్రం 6 గంటలకు ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి శు భకార్యానికి హాజరయ్యేందుకు వెళ్ళాడని, మరుసటి రోజు అనగా బుధవారం ఉదయం 11 గంటలకు ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టబడి ఉండడన్ని గమనించాడని పేర్కొన్నారు. అనుమానంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళం పగలగొట్టి వస్తువులన్నీ చిందరవందరగా పడివేసి ఉండడాన్ని గుర్తించి ఇంట్లో దొంగతనం జరిగిందని పోలీసులకు సమాచారం ఇచ్చాడని తెలిపారు.సమాచారం అందిన వెంటనే తమ సిబ్బందితొ వెళ్లి పరిశీలించామని,క్లూస్ టీం చోరీ జరిగిన ఇంటి వద్దకు చేరుకుని ఆధారాలు సేకరించారని తెలిపారు.సుధాకర్ తన ఇంట్లో సుమారు మూడున్నర తులాల బంగారపు వస్తువులు,రూ 12 వేల విలువ చేసే వెండి వస్తువులు చోరీకి గురయ్యాయని,వాటి విలువ సుమారు రూ 1ఒక లక్ష 50 వేల వరకు ఉంటుందని ఫిర్యాదు మేరకు ఎస్సై రవి కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం



# సెప్టెంబర్ 17న జాతీయ కార్మిక దినోత్సవం గుర్తించాలి

**– ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి**
**-సింగరేణి కోల్ మెన్ కార్మిక సంఘ్**





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– భారతీయ మజ్దూర్ సంఘ్ (బి.ఎం.ఎస్) ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతిని జాతీయ కార్మిక దినోత్సవంగా దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని బొగ్గు గనులు, శాఖల్లో బి.ఎం.ఎస్ జెండా ఆవిష్కరించి సమావేశాలు నిర్వహించారు. కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియాలోని సెంట్రల్ వర్క్‌షాప్, బి.ఎం.ఎస్ ఆఫీస్, పీవీకే–5, సి.ఎస్.పి, జేవిఆర్ ఓసి మరియు కిష్టారం ఓసి వద్ద జెండా ఆవిష్కరణ అనంతరం కిష్టారం ఓసిలో గేట్ మీటింగ్ కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబికెఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ మాట్లాడుతూ, భగవాన్ విశ్వకర్మను మొదటి ఇంజనీరు, మహా శిల్పి, సమస్త పనిముట్ల సృష్టికర్తగా, శ్రామిక వర్గానికి ఆదిదేవుడిగా స్మరించాలన్నారు. శ్రమకు, సృజనాత్మకతకు, నైపుణ్యానికి విశేష ప్రాధాన్యత ఇస్తూ, బి.ఎం.ఎస్ కార్యకర్తలు పనిని యజ్ఞంగా భావించి ప్రతి కార్మికునికి గౌరవం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతిని అధికారికంగా జాతీయ కార్మిక దినోత్సవంగా గుర్తించి ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఆయన పేర్కొంటూ, కొంతమంది కొన్ని కార్మిక సంఘాలు “మన దేశపు మహత్తర సంస్కృతిని పక్కన పెట్టి విదేశీ సిద్ధాంతాలను కార్మిక వర్గంపై బలవంతంగా రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మన సంప్రదాయాలు, సంస్కృతి ఎంతో ప్రాధాన్యత కలిగినవి. వాటిని విస్మరించి పాశ్చాత్య సంస్కృతిని ప్రోత్సహించడం క్షమించరాని తప్పు” అని ఆవేదన వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం వెంటనే స్పందించి, విశ్వకర్మ జయంతిని జాతీయ కార్మిక దినోత్సవం, అలాగే ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించే వరకు బి.ఎం.ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లట్టి జగన్మోహన్, టి.ఎస్. పవన్ కుమార్, రామ్ సింగ్, ఎం. శ్రీనివాస్, మొగిలి పాక రవి, నాగ ప్రసాద్, శ్యాం సుందర్, ఐత రవి, బిచ్చు, ఎం.వి. చారి, డి. వెంకటేశ్వర్లు, ధారావత్ నాగేశ్వరరావు, వీర కుమార్, సుధాకర్, సంగం చందర్, పల్లి ప్రకాష్, రాజమౌళి, ఇనుపనూరి నాగేశ్వరరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెరియార్ రామస్వామి నాయకర్ 146వ జయంతి



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– భారత దేశ సామాజిక ఉద్యమకారుడు హేతువాది మూఢనమ్మకాలను నిర్మూలనకు అశేషంగా కృషి చేసిన పెరియార్ రామస్వామి నాయకర్ 146వ జయంతిని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కొత్తగూడెం సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో బహుజన సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ తాండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిఎంలు శనగా వెంకటేశ్వరరావు, గోనె శ్రీకాంత్, సీనియర్ అడ్వకేట్ లక్కినేని దుర్గారావు, పెరియార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ మూఢనమ్మకాల నిర్మూలన భారతదేశంలో జరగాలని సూర్యం పైకి రాకెట్ పంపుతున్న ఈ క్రమంలో ఇంకా మూఢనమ్మకాలను పెంచి పోషించడం అనాలోచిత చర్యన్నారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల పూర్తి అవగాహన కల్పించాలని ఆవైపు చైతన్యం కలిగించి పెరియార్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు మేతిని లక్ష్మి, నక్కసృజన, జయదాస్ ప్రాణాధార ట్రస్ట్ కన్వీనర్ సంతోష్, శనగ రగన్ బాబు, స్వామి, శనగ రామచందర్, చదలవాడ సూరి, మురళి, బీసీ నాయకులు ప్రభాకర్, వేల్పుల భాస్కర్, జంపన్న, చంటి, బమ్ సెప్ నాయకులు సాగర్, మాదాసు ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

## డైలీ వర్కర్స్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**-ఎమ్మెల్యే జారెకు వినతి**

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)– డైలీ వర్కర్స్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణని డైలీ వర్కర్స్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కోరారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలసి తమ సమస్యను తెలిపి పరిష్కారం చేయమని కోరారు.



## సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సెప్టెంబర్ 17న తెలంగాణ విద్రోహ దినమే అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో సదస్సు నిర్వహించడం జరిగింది. పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య వ్యక్తులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. రంగారెడ్డి. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యలు మాట్లాడుతూ నిజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసినటువంటి చరిత్ర ప్రజలది ప్రధానంగా నిజం అంటే ముస్లిం రాజె కావచ్చు కానీ మన తెలంగాణ ప్రాంతంలో గాని మహారాష్ట్ర ప్రాంతంలోగాని కర్ణాటక ప్రాంతంలో గాని దాదాపు 16 జిల్లాలు కూడిన ప్రాంతాన్ని నిజం ప్రభుత్వం పరిపాలించిందన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఒక్క తెలంగాణలో మాత్రమే పెద్ద ఎత్తున భూస్వాములు ఉండేవారని, వెట్టిచాకిరి చేయించే వాళ్ళు వారి దౌర్జన్యాలను ప్రజల పైన విద్య వాళ్లు ఆడపిల్లలను కనాలి అంటే భయపడే పరిస్థితులు ఉండేవున్నారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి చైతన్యవంతమైన కమ్యూనిస్టులు ఏకధాటిపైకి వచ్చి దొర మీ బాంచన్ కాలముక్త అనే నినాదం కాదు బంధువు ఎత్తాలని చెప్పి ప్రజలను చైతన్యం పరిచారన్నారు. అలాంటి చరిత్ర కమ్యూనిస్టులది భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం బానిస సంకెళ్లు విముక్తి కోసం వీళ్లు పోరాటం వైపు నడిపించారన్నారు అలాంటి సమయంలో 1947లో ఈ దేశానికి స్వతంత్రం వచ్చిందని అనేక ప్రాంతాల్లో రాజలికల ఉన్న దేశాన్ని ఒక రాష్ట్రాన్ని భారతదేశంలో కలపాలని నెహ్రూ సర్కార్ ప్రయత్నం చేసిందన్నారు. అందులో భాగంగానే స్వతంత్ర రాజ్యాంగం ఉంటామని ప్రకటించిన ప్రభుత్వం చెప్పడంతో ఆపరేషన్ పోలో పేరుతో యుద్ధం ప్రకటించినట్టు నెహ్రూ ప్రభుత్వం చేసింది కానీ ఆ పోరాటంలో వేలాదిమంది కమ్యూనిస్టు నాయకులను హతమార్చారన్నారు. ఇది ప్రజలకు పాలకులు జరిగిన భూమి కోసం పోరాటం అందుకే ఇది ఇతర రాజకీయ పార్టీలు అన్నట్టుగా విలీనం కాదు విమోచన కాదు విద్రోహ దినమే అని వారు పేర్కొన్నారు ఈ పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు జోహార్లు అర్పించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాయిని రాజు. మాచర్ల సత్యం. కే కల్పన. అమలపూడి రాము ఆర్ మధుసూదన్ రెడ్డి. గోకిన పల్లి ప్రభాకర్. కే శంకర్. నూ పా భాస్కర్. జిల్లా నాయకులు ఎస్కే యాకూబ్ షావలి. కల్లూరి కిషోర్ ఏదులాపురం గోపాలరావు. బానోతు ధర్మ. పెద్ద బోయిన సతీష్. పద్మ. వీరభద్రం. బుచ్చిరాజు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఒకే రోజు నలుగురుకి పురుడు

**-ఆసుపత్రి సూపరడెంట్ రాధ రుక్మిణి...**



అశ్వరావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి రోజు, రోజు కి రోగులకు దగ్గర అవుతున్న తరుణంలో ఈ రోజు ఆసుపత్రి సూపరడెంట్ డాక్టర్ . రాధ రుక్మిణి పర్యవేక్షణ లో డాక్టర్ మౌనిక ఒక్క రోజే నాలుగు పెద్ద ఆపరేషన్‌లు చేసి నలుగురు పిల్లలకి పురుడు పోశారు. వారిలో ఒకరు ప్రాణాపాయ స్థితిలో వున్న ఎదురు కాళ్లు తొ ఒకరు జన్మనిచ్చారు. పుట్టిన నలుగురు లో ఇద్దరు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు జన్మిచ్చారు. ఇక్కడ జరుగుతున్న వైద్యనికి అశ్వారావుపేట చుట్టూ ప్రక్కల వున్న మారు మూల గిరిజన గ్రామాల నుండి రోగులు హాస్పిటల్ కి అధిక సంఖ్యలో వస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రి కి వెళ్లి ఖర్చు తొ కూడుకున్న వైద్యాని ఉచితం గా అందిస్తున్న హాస్పిటల్ సిబ్బంది ని రోగి తాలూకా బంధువులు అభినందించారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతొ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ డిసిహెచ్ఎస్ రవి బాబు సూచనలు ప్రకారం మేము వైద్యం చేసుకుంటూ రోగులకు సేవ చేస్తున్నాం అని రాధ రుక్మిణి అన్నారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డా మౌనిక, ఆసుపత్రి హెచ్ ఎన్ మంగతయమ్మ ఓటి నర్సింగ్ ఆఫీసర్ సుజాత, ఎంఎన్ఓ సాంబయ్య తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## జూలూరుపాడులో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**-జాతీయ జెండా ఆవిష్కరించిన మండల అధికార యంత్రాంగం**

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ తాళ్లూరి రవి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ తూమాటి శ్రీనివాస్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బాధావత్ రవి, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్వో జి ప్రసాదరావు, ప్రాథమిక సహకార పరపతి సంఘం కార్యాలయంలో సొసైటీ చైర్మన్ కొమ్మినేని పాండురంగారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అధికారులు మండల ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

